


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 28 జులై 2025 పేజీలు 12


జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా

# ఎగురవేయాలి

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గం, బోరబండ డివిజన్‌లోని ఎన్ఆర్ఆర్‌పురం సైట్1లో గల షహీద్ తుర్రెబాజ్ ఖాన్ కమ్యూనిటీహాల్‌లో మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. రానున్న జూబ్లిహిల్స్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మంత్రితో పాటు కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, చైర్మన్ వెంకటరామ్‌రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్‌కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి ప్రతి పౌరుని

# సామాజిక బాధ్యత

- రాజ్యాంగంలోని విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హక్కులను అనుభవించలేరు
- 'హెచ్ ఎన్ ఎస్ చికిత్సాలయ్' ప్రారంభోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాజాన్ని అభివృద్ధి చేయడం సమాజంలోని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అందులో భాగంగా వివిధ వర్గాల సంఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఎవరి శక్తి మేరకు వారు సేవా కార్యక్రమాలను కొనసాగించాలన్నారు. హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్.ఎన్.ఎస్ ) వారి సభ్యులతో పాటు పేదలకు కనీస చార్జీలతో వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సిక్ విల్లెజ్ లో హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్ ఎన్.ఎస్) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్'ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, హెచ్.ఎన్.ఎస్ అధ్యక్షులు పదమ్ జైన్, సలహాదారులు రామ్ గోయల్,

మిగతా 2లో

సైబరాబాద్ పరిధిలో

## జులైలో డ్రంకెన్ డ్రైవ్ కేసులు 1,318

38 మందికి జైలు శిక్ష....

వివరాలు వెల్లడించిన సైబరాబాద్ పోలీసులు



కొండాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల సందర్భంగా ఒక్క జులై నెలలోనే 1318 మందిని పట్టుకున్నామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. ఇందులో 38 మందికి జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. మరో 31 మందికి జరిమానా విధించారు. ఇక శనివారం రాత్రి నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల్లో 120 మంది పట్టుబడినట్లు తెలిపారు. 71 మంది బైకర్లు, నలుగురు ఆటో డ్రైవర్లు, 43 మంది ఫోర్ వీలర్ డ్రైవర్లు, ఇద్దరు హెవీ వెహికల్ డ్రైవర్లు ఉన్నారు.106 మంది నిందితుల రక్తంలో ఆల్కహాల్ సాంద్రత 35 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 200 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉంది. మరో ఎనిమిది మందికి 201 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 300 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉంది. ఇంకో ఆరుగురిలో 301 %ఎస్త్ర/100 ఎశ్రీ% నుండి 500 %ఎస్త్ర/100 ఎశ్రీ% వరకు ఉన్నాయి. వీరందరిని కోర్టు ముందు హాజరు పరిచి శిక్ష విధిస్తామన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడుపుతూ ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే,వారిపై బీఎన్ఎస్ సెక్షన్ 105 కింద కేసు నమోదు చేయబడుతుంది.

# సృష్టి బాగోతం

- సరోగసీ పేరిట చైల్డ్ ట్రాఫికింగ్ పాల్పడుతున్న వైనం
- విశాఖలో టెస్టులు.... నగరంలో డబ్బుల చెల్లింపులు
- నిర్వాహకులతో పాటు ఏడుగురు అరెస్ట్
- సంచలన విషయాలు వెల్లడించిన నార్త్ జోన్ డీసీపీ



సిటీబ్యూరో, జూలై 27:సరోగసీ పేరిట చైల్డ్ ట్రాఫికింగ్ పాల్పడుతున్న సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బాగోతం గుట్టు రట్టుఅయ్యింది. ఢిల్లీకి చెందిన మహిళ బిడ్డను కొనుగోలు చేసి రాజస్థాన్ కు చెందిన దంపతులకు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వహకులు విక్రయించిన ట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు వివరాలను నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాల్, హైదరాబాద్ జిల్లావైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి తో కలిసి సికింద్రాబాద్‌లోని తన కార్యాలయంలో ఆదివారం వెల్లడించారు. గతేడాది ఆగస్టులో ఐవీఎఫ్ కోసం సికింద్రాబాద్ లోని సృష్టి ఫెర్టిలీటి సెంటర్ నిర్వహకులు డాక్టర్ నమ్రతను రాజస్థాన్ కు చెందిన దంపతులు గోవింద్ సింగ్, సోనియా సంప్రదించారు. టెస్టుల కోసం రూ.66 వేలు తీసుకొని సరోగసీకి వెళ్లమని డాక్టర్ వాళ్లకు సూచించారు. దంపతుల స్పెర్మ్, అండం తీసుకొని సరోగసి చేస్తామన్నారు. మొత్తం రూ. 30 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. రూ.15 లక్షలు నగదు, మరో రూ.15 లక్షలు చెక్కు ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ క్రమంలోనే గతేడాది ఆగస్టులో రూ.5 లక్షలను నమ్రత బ్యాంక్ ఖాతాకు దంపతులు బదిలీ చేశారు. విశాఖలో టెస్టులు.సెప్టెంబర్ లో సృష్టి సెంటర్ నిర్వహకులు దంపతులను విశాఖకు పిలిపించారు. అక్కడ వారి నుంచి స్పెర్మ్, అండం సేకరించారు.

మిగతా 2లో

# ఘనంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి జన్మదిన వేడుకలు

## కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన సుధాకర్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి. సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం రెడ్ ట్యాంక్ చౌరస్థాలో జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌యాదవ్ మాట్లాడు తూ సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగానే ఎల్బీనగర్ అభివృద్ధి ప్రధాత దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే తపనతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే దేవిరె డ్డి సుధీర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలనే తపనతో కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు సుధాకర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, నాయకులు అనిల్‌చౌదరి, ఉద్యమ నాయకులు గడ్డం మల్లేష్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, మణిదీప్, అరుణ్‌రాజ్, రాంబాబు, నితిన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు అంతర్ రాష్ట్ర గంజాయి నిందితులను అరెస్టు చేసిన సౌత్-ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సౌత్-ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేకంగా బండ్లగూడ పోలీసులతోకల్సి దాడులు నిర్వహించి, ముగ్గురు అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్టు చేసి,వారివద్దనుంచి 25 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. ఏక్బాల్ సిద్ధిఖీ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....రాజమండ్రిలోని ఆర్ట్స్ కాలేజీకి మహ్మద్ షమీరుల్లా బేగ్ (35),రాజమండ్రిలోని మల్లయ్యపేటకు చెందిన బోడుగు రాజేష్ (26),రాజమండ్రికి చెందిన సొంకవల్లి నరేష్ (29)లుకల్సి బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వైట్ కలర్ వ్యాగర్‌లో బండ్లగూడ ఎక్స్ రోడ్డువద్ద ముగ్గురు అంతర్ రాష్ట్ర గంజాయి నిందితులు గంజాయిని అమ్మేందుకు తరలిస్తున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో,తమ పోలీసులు బండ్లగూడ పోలీసులతోకల్సి వారిని పట్టుకుని,వారివద్దనుంచి సుమారు రూ.3,90,000ల విలువైన గంజాయిని,వ్యాగనర్ కార్,మూడు వేల నగదు,నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడి కేసులో చాంద్రాయణగుట్ట డివిజన్ ఏ.సి.పి. ఎ. సుధాకర్, ఇన్‌స్పెక్టర్ సైదాబాబు,,టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె. గురునాథ్,డి.ఐ. బి. శ్రీనివాస్‌రావు,ఎస్.ఐ. నాగరాజ్‌రెడ్డితోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సృష్టి బాగోతం

**మొదటి పేజి తరువాయి :** ఈ క్రమంలోనే విడతల వారీగా నగదును బాధితులు డాక్టర్ నమ్రత ఖాతాలలో జమ చేస్తూ వచ్చారు. సెప్టెంబర్ నెలలో సరోగసీ విజయవంతంగా ప్రారంభించామని చెప్పి.. మరికొంత నగదు నమ్రత తీసుకున్నరు. ఈ ఏడాది మే నెలలో మొత్తం నగదును బాధితులు చెల్లించారు. ఒప్పందం ప్రకారం బాధితులు డీఎన్ ఏ పరీక్షలు చేయాలని కోరారు. ఇందుకు నమ్రత నిరాకరించారు. సరోగసీకి అంగీకరించిన మహిళ భర్త ఆదనంగా రూ.3.50 లక్షలు డిమాండ్ చేస్తున్నారని చెప్పడంతో.. రూ.2.50 లక్షలు బాధిత దంపతులు చెల్లించారు.

**సరోగసీ పేరిట మోసం.....** డబ్బులు మొత్తం చేల్లించిన తర్వాత విశాఖ సృష్టి సెంటర్ ఇన్ చార్జీ కళ్యాణి శిశువు వద్దనుకున్న అస్సాంకు చెందిన గర్భవతి అయినా ఓ మహిళ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. పుట్టగానే తన బిడ్డను ఇస్తే రూ.90 వేలు ఇస్తామని చెప్పింది. దీంతో ఒప్పుకున్న గర్భవతి అయిన మహిళను ఢిల్లీ నుంచి ఫ్లైట్ లో విశాఖకు తీసుకు వచ్చారు. మహిళ మగ శిశువుకు జన్మనించింది. సరోగసీ ద్వారా మగ బిడ్డ పుట్టాడని రాజస్థాన్ దంపతులకు ఆ బిడ్డను అప్పగించారు. అనంతరం ఆ బిడ్డకు తమ పోలికలు లేకపోవడంతో.. ఢిల్లీలో శిశువుకు డీఎన్ ఏ పరీక్ష నిర్వహించగా,బిడ్డ తమది కాదని బాధిత దంపతులు గుర్తించారు.

శిశువును అసలైన తల్లిదండ్రులకు ఇవ్వాలని తెలిపారు. ఈ క్రమంలో నమ్రత,..బాధితుల ఫోన్ నెంబర్లను బ్లాక్ చేశారు. దీంతో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పై బాధిత దందపుతులు గోపాలపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. శనివారం సృష్టి సెంటర్ లో డీసీపీ రష్మీ పెరుమాల్, డీఎంహెచ్ ఓ డాక్టర్ వెంకటీ, ఆర్డీవో రఘురామ్ లు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రెండు సంవత్సరాల సెంటర్ లావాదేవీలు, డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇది సరోగసి కాదు.. చైల్డ్ ట్రాఫికింగ్ .. ఈ వ్యవహారంపై కేసు నమోదు చేశామని..డాక్టర్ నమ్రతతోపాటుమరో ఏడుగురిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘన...

సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వహకులు చాలా నిబంధనలు ఉల్లంఘించినట్లు హైదరాబాద్ జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి తెలిపారు. ఆ ఆస్పత్రికి సరైన అనుమతులే లేవన్నారు. డాక్టర్ సిబ్బంది ఎవరు సరైన నిపుణులు కాదని, ఆసుపత్రి సర్టిఫికేట్స్ కు 2021లోనే గడువు తీరిందన్నారు. మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా ఆసుపత్రిని నడుపుతున్నారు. దీనిపై కోర్టులో కేసులు నడుస్తున్నాయి. అందుకే కోర్టును మూసి వేస్తున్నమని చెప్పిన నిర్వహకులు గుట్టు చప్పుడు కాకుండా నడుపుతున్నారని వెంకటి తెలిపారు.

**నిందితుల వివరాలు:** A1: డాక్టర్ అట్లూరి నమ్రత ఏ పచ్చిపాల నమ్రత (64), యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్స్ యజమాని ,A2: పచ్చిపాల జయంత్ కృష్ణ (25), నిందితురాలు డాక్టర్ నమ్రత కుమారుడు , A3: సి. కళ్యాణి అచ్చయ్యమ్మ (40), యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మేనేజర్, A4: గొల్లమండల చెన్నరావు (37), ల్యాబ్ టెక్నీషియన్ %ం% ఎంబ్రియాలజిస్ట్ , A5: నార్గుల సదానందం (41), అనస్థీషియా స్పెషలిస్ట్, గాంధీ ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్, A6: ధనశ్రీ సంతోషి (38), అసోం నివాసి, A9: మహమ్మద్ అలీ (38), అసోం నివాసి, A10: శ్రీమతి నస్రీన్ బేగం (25), మహమ్మద్ అలీ ఆడిక్ భార్య, అసోం నివాసి , A7,A8 ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు.

## ఎమ్మెల్యే దేవిరెడ్డికి పి. కృష్ణ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కి బిఎన్ రెడ్డినగర్ డివిజన్ శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు పి. కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కాలనీ వాసులతో కలిసి పాల్గొన్న కాలనీ అధ్యక్షుడు పి. కృష్ణ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే దేవిరెడ్డికి సంజయ్‌కుమార్ శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంజయ్‌కుమార్ పాల్గొని ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత




**మొదటి పేజి తరువాయి :** హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్, సికింద్రాబాద్ కంటోన్ బోర్డ్ సభ్యురాలు బి.నర్మద మల్లిఖార్జున్ తదితరులు ప్రసంగించారు. సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ.. సమాజం లేకుండా మనుషుల మనుగడ అసాధ్యమని, సమాజం శక్తివంతంగా ఉంటేనే ప్రజలు శక్తివంతంగా ఉంటారన్నారు. దేశ ప్రగతికి వైద్య సేవలు పునాది లాంటివని, కులం, మతం, ప్రాంతం, భాష అనే బేధాలు లేకుండా వైద్య సేవలు ప్రజలందరికీ అందాలన్నారు.సమాజంలోని కొంత మంది తాము నిర్వర్తించే విధులను విస్మరిస్తూ హక్కులను మాత్రమే అడుగుతున్నారన్నారు. ప్రజలు సమాజంలో తమ విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హక్కులను అనుభవించలేరని గవర్నర్ స్పష్టం చేశారు. సమాజంలో అత్యవసరమైన వైద్య సేవలను అందించడంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ లాంటి స్వచ్ఛంధ సేవా సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, అందు కోసం రాజ్ భవన్ ద్వారాలు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని గవర్నర్ చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ మాట్లాడుతూ.. చికిత్సాలయ్ హెచ్.ఎన్.ఎస్ సోసైటీ సభ్యులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి కనీస చార్జీలతో వైద్య సేవలు, వైద్య పరీక్షలను అందించచనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డుదారులకు తమ చికిత్సాలయ్ ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పురుషోత్తం అగర్వాల్ మాట్లాడుతూ... హెచ్.ఎన్.ఎస్ ఆసుపత్రిలో నిర్వహించే వైద్య పరీక్షలను కార్పొరేట్ ఆసుపత్రులు కూడా గుర్తించి ధృవీకరించే విధంగా, వివిధ రకాల ఉద్యోగులకు ఉండే బీమా కార్డుదారులకు కూడా అవసరమైన వైద్య సేవలు అందించేందుకు ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ ప్రధాన కార్యదర్శి దీపక్ బింద్రాజ్ ఉపాధ్యక్షులు సుశీల్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సందీప్ మిట్టల్, కోశాధికారి నారాయణ్ చౌదరి, హర్యాణా సేవా సంఘం అధ్యక్షులు రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్మాణానికి విరాళాలు అందజేసిన దాతలు, ట్రస్టీలను గవర్నర్ ఘనంగా సత్కరించారు.

# కొండాపూర్‌లో రేవ్ పార్టీ

## భగ్నం చేసిన పోలీసులు.....

## 9 మంది అరెస్ట్......ఆరు కార్లు, డ్రగ్స్ స్వాధీనం...



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ లో రేవ్ పార్టీ కలకలం రేపింది. శనివారం రాత్రి ఎస్ వి నిలయం అపార్ట్ మెంట్ లో కొంతమంది రేవ్ పార్టీకి ఏర్పాటు చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి పార్టీని భగ్నం చేశారు. పార్టీ నిర్వాహకులు సహా మొత్తం 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరంతా ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారేనని సమాచారం. విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు ఏపీ నుంచి సంపన్న యువకులను పిలిపించి వీకెండ్ లో రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.అపార్ట్ మెంట్ లో సోదాలు నిర్వహించగా.. 2.080 కేజీల గంజాయి, 50 ఓజీ కుష్ గంజాయి, 11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రూమ్, 1.91 గ్రాముల డ్రగ్స్ లభించినట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్, ఆర్గనైజర్లు ప్రవీణ్ కుమార్ అలియాస్ మన్నే, అప్పికోట్ల అశోక్ కుమార్, సమ్మెల సాయికృష్ణ, హిట్ జోసఫ్, తోట కుమారస్వామి, అడపా యశ్వంత్, శ్రీదత్, నంద, సమతా, తేజ ఉన్నారు. మరో ముగ్గురు పరారయ్యారని, వారిపైనా కేసు నమోదు చేశామని అధికారులు తెలిపారు.

# సుధీర్ కుమార్‌కు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : స్వయంగా గీత రచన స్వర రచన చేసి గానం లో ప్రతిభ చూపగల మేటి సుధీర్ కుమార్ అని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ ప్రశంసించారు త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్(ఇండియా) నిర్వాహణలో ప్రఖ్యాత లలిత గీత దర్శకుడు గాయకుడు సుధీర్ కుమార్ ఐదు దశాబ్దాల సంగీత రంగం లో పూర్తి చేసుకున్న సందర్భం గా వంశీ జీవిత సాఫల్య సంగీత పురస్కారం ప్రదానోత్సవ సభ జరిగింది ముఖ్య అతిథిగా డాక్టర్ రమణ పాల్గొని పురస్కార ప్రదానం చేసి మాట్లాడారు గంధర్వ అంశ ఉంటే నే కళాకారులు కాగలరు అని అలాంటి మధుర స్వర జ్ఞాని సుధీర్ అన్నారు అయన గానం వలే సహృదయం అన్నారు అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ సుధీర్ కుమార్ వొక కాలం లో ఆకాశ వాణి, దూరదర్శన్ లోనే కాకుండా ప్రతి టి వీ సీరియల్ సింగిల్ ఎపిసోడ్ ప్రైవేట్ పాటలు పని అత్యంత బిజీ గా ఉండే కళాకారుడు అని తెలిపారు ఆయన గొప్ప సృజన శీలి అన్నారు లలిత సంగీత దర్శకుడు కలగా కృష్ణ మోహన్ మాట్లాడుతూ తొలి తరం లో ఆకాశ వాణి లో లలిత గీతాలు ప్రచుర్యానికి దోహదం చేసిన వారిలో సుధీర్ ఒకరు అని వివరించారు వంశీ రామ రాజు స్వాగతం పలికిన సభలో సుధీర్ కుమార్ ను పలువురు గాయని గాయకులు టి వి నటులు సత్కరించారు తొలుత సుధీర్ కుమార్ స్వర గీత రచన చేసిన గీతాలు విజయ లక్ష్మి సురేఖ శశి కళ వినోద్ బాబు తదితరులు ఆలపించారు కార్యక్రమాన్ని సుధా దేవి శైలజ పర్య వేక్షణ చేయగా సుధామయి వ్యాఖ్యానం చేశారు.

# విదేశాల్లో ఉన్నత విద్యావకాశాలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు గల అవకాశాలను, అక్కడి పరిస్థితులను వివరించేందుకు బంజారాహిల్స్‌లోని తాజ్ దక్కన్ హొటల్‌లో ఆదివారం ఐ 20 ఫీవర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు అపూర్వ స్పందన లభించింది. అమెరికా, ఆస్ట్రేలియా దేశాల్లోని ప్రసిద్ధి చెందిన 39 యూనివర్సిటీల ప్రతినిధులు ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో పాల్గొన్నట్లు నిర్వాహకులు నవీన్ యాతపు తెలిపారు. విద్యార్థులకు అక్కడ యూనివర్సిటీలలో కోర్సులతో పాటు స్కాలర్‌షిప్‌లు, వసతులు, విద్య పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాలు, ఇమ్మిగ్రేషన్ సమయంలో తలెత్తుతున్న సమస్యలపై అవగాహన కల్పించారు. హారిజోన స్టేట్ యూనివర్సిటీ, నార్త్ ఈస్టన్ యూనివర్సిటీ, స్టోని బ్రూక్ యూనివర్సిటీ, నార్త్ టెక్సాస్ యూనివర్సిటి, యూనివర్సిటీ ఆఫ్ టస్మేనియా, ఫిండరస్ యూనవర్సిటీలతో పాటు పలు యూనివర్సిటీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు హరీష్, ప్రదీప్, అరవింద, డ్యులింగో ఇంగ్లీష్ టెస్ట్ ప్రతినిధి కృతి తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపిన గంగుల అశోక్ యాదవ్,పోతుల రాజేందర్,రమేష్ యాదవ్‌లు హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆదివారం నాగార్జున ఎన్క్లేవ్ లోని ఆయన నివాసంలో గంగుల అశోక్ యాదవ్ ,పోతుల రాజేందర్ ,గంగుల రమేష్ యాదవ్ లు కలిసి ఆయనను శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ముత్యాలమ్మ, పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు



సీతాఫలమండి మేజర్ న్యూస్: సీతాఫలమండి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో బోనాల జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, కనకట్ల హరి, అంబల రాజేశ్వరరావు, కన్నాభిరామ్, ప్రకాష్ గౌడ్, హనుమంతు ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, ముఠా గణేష్, నీలి శ్రీనివాస్, దేవుడు కుమార్, ప్రతాప్ కుమార్, రాజేష్ ముదిరాజ్, అడ్డగుట్ట విజయ్, పొట్టి శ్రీనివాస్ టిడీపీ, ప్రవీణ్ కుమార్ టిడీపీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరందరినీ ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ కళా ప్రకాష్ ఘనంగా సన్మానించారు.

## శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మను దర్శించిన సికింద్రాబాద్ టిడిపి ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్



సీతాఫలమండి మేజర్ న్యూస్: మేడిబావిలోని శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా టిడిపి నాయకులు అలయ కమిటీ అలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ మేడిబావి ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటి టిడిపి నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.వి.కృష్ణ, విజయ్ కుమార్, ప్రవీణ్, పొట్టి శ్రీను,శంకర్, శశిరేఖ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

### వి.హెచ్.పి.ఎస్ సీతాఫలమండి డివిజన్ ఉపఅధ్యక్షునిగా జయచంద్ర




సీతాఫలమండి మేజర్ న్యుస్: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారంగా ఆగస్టు 13న వి.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు, చేయూత పెన్షన్‌దారుల, మహాగర్జనను విజయవంతం చేయడంలో భాగంగా వికలాంగులు చేయూత పెన్షన్‌దారుల సమావేశ అనంతరం వి.హెచ్.పి.ఎస్ సీతాఫలమండి డివిజన్ ఉపఅధ్యక్షునిగా జయచంద్ర నియమించడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో బంగారు

### పతకం సాధించిన కాలేరు ప్రియాంక



సీతాఫలమండి మేజర్ న్యూస్: సీతా ఫల మండికి చెందిన కాలేరు ప్రియాంక సరూర్ నగర్ ఇండోర్ స్టేడి యంలో జరిగిన తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించి మొదటి స్థానంలో నిలిచింది.

# వేడుకగా వివాహ పరిచయ వేదిక



నల్లకుంట, మేజర్ న్యూస్: ఆదివారం కాచిగూడ లోని మున్నూరుకాపు భవన్ లో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదిక కార్యక్రమం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో యువతి, యువకులు వారి తల్లిదండ్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వేంకటేశ్వర రావు, మ్యారేజ్ బ్యూరో చైర్మన్ గోపాల రాధ కృష్ణ, కన్వీనర్ సురేష్,రాజు కార్యవర్గ సభ్యుల సేవాలు ప్రశంసనీయమని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు మున్నూరు పేర్కొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**రవికుమార్ యాదవ్,గంగాధర్ రెడ్డి**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి లో సేవాభారతి ఎల్ సి హెచ్ గ్రీన్ ల్యాండ్స్ డా. ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అదే విధంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో రెండో రోజు ఆకట్టుకున్న భారతీయ నృత్య న్వయ మహొత్సవ





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ గురువు కిరణ్మయి బోనాల ఆధ్వర్యంలో రెండో రోజు "భారతీయ నృత్య న్వయ మహొత్సవ" ఏ ఫెస్టివల్ ఆఫ్ పరంపర లో ఆది వారం సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ పద్మ కళ్యాణ్ శిష్య బృందం ప్రహల్లాద పట్టాభిషేక శబ్దం, వినరో భాగ్యము విష్ణు కథ అంశాలు ప్రదర్శించారు. వన శ్రీ జయరాం శిష్యుడు వసీం రాజా మహాదేవ శంభో, జగదోద్ధారణ, దేవం దేవం భజే అంశాలు ప్రదర్శించి మెప్పించారు. శ్రీ రొయ్యూరు శేషసాయి బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ ఫౌండర్ , వన శ్రీ రావు సంగీత నాటక అకాడమీ హాజరై కళాకారులను అభినందించారు.

# సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో రేవ్ పార్టీ

● కొండాపూర్‌లో వెలుగు చూసిన రేవు పార్టీల ముఠాలు ● 11 మందిపై కేసు నమోదు 9 మంది అరెస్ట్ ● ఆరు కార్లు డ్రగ్ స్వాధీనం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వీకెండ్ వచ్చిందంటే చాలు, సర్వీస్ అపార్ట్మెంట్లో మద్యం విందులు. డ్రగ్స్ వినియోగాలు అమ్మాయిలు.. డాన్సులు.. రేవు పార్టీలు..ఇలా ఒకటేమిటి కొండాపూర్ ఏరియాలో జరుగుతున్న చిత్ర విచిత్రాలు, వివరాల్లోకి వెళ్తే... కొండాపూర్ ఎస్వీ నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్ లో ఏపీకి చెందిన కొన్ని ముఠాలు అక్కడివారిని వీకెండ్ సందర్భంగా హైదరాబాద్ కు తీసుకువచ్చి హైదరాబాద్ సర్వీస్ అపార్ట్మెంట్లో రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నారు. ఇలాంటి రేవు పార్టీని శనివారం రాత్రి స్టేట్ ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ బి టీం ఎస్సై సంధ్య బాలరాజు ఇతర సిబ్బంది కలిసి దాడి చేసి పట్టుకున్నారు.విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు,శివం రాయుడు అనే కొంతమంది గుట్టు చప్పుడు కాకుండా మారుపేరులతో మారు బ్యాంక్ అకౌంట్తో మారు ఆధార్ కార్డులతో డబ్బున్న సరాబులను తీసుకువచ్చి రెండు రోజులపాటు ఎంజాయ్ చేయించి తీసుకు వెళుతుంటారు. ఇలాంటి ముఠాను ఎస్టిఎఫ్ బి టీం పట్టుకున్నారు. వీరందరినీ శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించినట్లు సిఐ సంధ్య తెలిపారు. వీరి వద్ద నుంచి 2.080 కేజీల గంజాయిని, 50 ఓజీ కుష్ గంజాయిని,11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రూమ్ ను, 1.91 గ్రాముల చెరస్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నాలుగు కార్లను 11 సెల్ ఫోన్లను 9 మందిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కింగ్ కెన్ షేర్ రాహుల్ డ్రగ్స్ ను తెప్పించే వ్యక్తి ను ఆర్గనైజర్ ప్రవీణ్ కుమార్ అలియాస్ మన్నే అప్పికోట్ల అశోక్ కుమార్ ఆర్గనైజర్ సమ్మెల సాయి కృష్ణ హిట్ జోసఫ్ తోట కుమారస్వామి అడపా యశ్వంత్ శ్రీ దత్, నంద సమతా తేజ లను అరెస్ట్ చేశారు వీరితో పాటు మరో ముగ్గురు పై కూడా కేసు నమోదు చేశారు వారు పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు.

## సినెపోలిస్ లులు మాల్‌లో లేసర్ ప్రొజెక్షన్ అప్‌గ్రేడ్‌తో హైదరాబాద్‌లో టెక్నాలజీ ఆధారిత సినిమా ఆవిష్కరణ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రీమియం మూవీ-%స్త్రశీఱఅస్త్ర% అనుభవాలలో ప్రపంచంలో ముందున్న సినెపోలిస్ ఇండియా, భారతదేశంలోనే మొట్టమొదటి అంతర్జాతీయ సినిమా ఎగ్జిబిటర్, హైదరాబాద్‌లో తన సినిమా అనుభవాలను మరింత ఆధునీకరించేందుకు లులు మాల్ ప్రాపర్టీలో శక్తివంతమైన టెక్నాలజీ అప్‌గ్రేడ్‌ను ప్రవేశపెట్టింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ప్రారంభించిన సినెపోలిస్, హైదరాబాద్ యొక్క ఫ్లాగ్‌షిప్ థియేటర్ విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఇప్పుడు లులు మాల్‌లోని అన్ని స్క్రీన్‌లలో లేసర్ ప్రొజెక్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ చర్య ద్వారా తదుపరి తరం ఫార్మాట్లు మరియు తేటతెల్లమైన, మునుపెన్నడూ లేని మూవీ అనుభవాలను అందించేందుకు పెట్టుబడిని కొనసాగిస్తున్నట్లు సినెపోలిస్ తెలియజేస్తోంది. లేసర్ ప్రొజెక్షన్ అప్‌గ్రేడ్‌లోని ముఖ్య లక్షణాలు: అత్యుత్తమ చిత్రం నాణ్యత %-% ప్రతి సీన్‌లోనూ అసాధారణ స్పష్టత మరియు లోతు, అద్వితీయమైన ప్రకాశం %-% విజువల్స్ మరింత వైవిధ్యంగా మెరిసేలా లూమినెన్స్ మెరుగుదల, తీవ్రమైన, నిజమైన రంగులు %-% కథనాలను జీవంతో నింపే రంగుల విభిన్నత ఈ సందర్భంగా, సినెపోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్



దేవాంగ్ సంపత్ మాట్లాడుతూ హైదరాబాద్ మా కోసం ఒక కీలక మార్కెట్. ఇక్కడ మేము టెక్నాలజీ ద్వారా ముందడుగు వేయడం గర్వకారణం. మా ఫార్మాట్‌తో ప్రారంభించిన తరువాత, ఇప్పుడు లేసర్ ప్రొజెక్షన్‌తో అప్‌గ్రేడ్ చేయడం మా కట్టుబాటును మరోసారి చాటిచెప్పుతోంది %-% అదనంగా టెక్నాలజీతో ఆధునికమైన, అత్యుత్తమ సినిమాటిక్ అనుభవం అందించడంపై." అని తెలిపారు. ఈ వ్యూహాత్మక అప్‌గ్రేడ్ ద్వారా, సినెపోలిస్ ఇండియా టెక్నాలజీ, ఆధ్యాత్మిక కథనశక్తి మరియు సౌకర్యాన్ని మిళితం చేస్తూ నగరం నగరానూ భవిష్యత్తుకు సిద్ధమైన సినిమా వేదికల తరం దిశగా ముందుకు సాగుతోంది.

# అమరవాది ఫౌండేషన్ పురస్కారాలు ప్రదానం

### మూడు పుస్తకాల ఆవిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27: అమరవాది ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాహిత్య రంగలలో విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి సాహిత్య పురస్కారాలతో సన్మానించుకోవడం అభినందనీయమని ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సాహిత్య పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కసిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని 2025 సంవత్సరానికి గాను అమరవాది హైమవతి సాహిత్య పురస్కారాన్ని కవయిత్రి, రచయిత్రి శీలా సుభద్రాదేవికి, డా. అమరవాది ప్రసాద్ బాల సాహిత్య పురస్కారాన్ని బాల వికాసకారులు, బాల సాహితీవేత్త డా. అమ్మిన శ్రీనివాసరాజుకు ప్రదానం చేశారు. అనంతరం డా. అమరవాది నీరజ రచించిన బాలల బొమ్మల పుస్తకం 'అంజు' ప్రముఖకవి డా. పత్తిపాక మోహన్ తెలుగు బాల గీతాలు 'ఆకుపచ్చపాట'కు డా. షేక్ అబ్దుల్ ఘనీ చేసిన హిందీ బాల గీత అనువాదం 'హరేభరే గీత్' పుస్తకంతో పాటు ప్రముఖ బాల వికాసకారులు గరిపెల్లి అశోక్ పిల్లల కథల పుస్తకం 'గోటీలాట' ను ఆచార్య కసిరెడ్డి అవిష్కరించారు. సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డా. పత్తిపాక మోహన్ అధ్యక్షతన జరిగిన సభలో బాల వికాసకారులు మాడభూషి స్మారక సమితి అధ్యక్షులు మాడభూషి లలితాదేవి, అమరవాది నీరజ, చింతకింది మాల్యా, డా. హారిక చెరుకుపల్లి, మాచిరాజు కామేశ్వర రావు, మంచి పుస్తకం సురేష్, అకెళ్ళ సుబ్బలక్ష్మి, శాంతారావుతో పాటు పలువురు బాల సాహితీవేత్తలు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ ధర్పల్లి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి లింగోజిగూడ మరియు సరూర్‌నగర్ డివిజన్ల పరిధిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికులతో కలిసి బోనాల జాతరల్లో పాల్గొని, భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరిపారు. ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలు బలోపేతం అవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి తన్మాయ్, ప్రవీణ్ రెడ్డి, రోహిత్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్త్ క్యాంపులో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ షనయ్ హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంపులో పాల్గొన్న బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ.

## అమ్మవారిని దర్శించుకున్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి బోనాల పండుగ సందర్భంగా స్థానిక అమ్మవారి దేవాలయాలను దర్శిం చుకున్న కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్, కాంగ్రెస్ నాయకుడు దాడిగ సందీప్.

## భారతీయ సాంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలి





రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 27 : భారతీయ సాంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంచలన డ్యాన్స్ ఆఫ్ స్కూల్ అధ్యక్షురాలు పద్మ కళ్యాణి, గురువు వనశ్రీ అన్నారు. భారతీయ నృత్యన్వయ మహోత్సవం పేరిట ఫెస్టివల్ ఆఫ్ పరంపర కార్యక్రమాన్ని రోజులపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు కిరణ్మయి బోనాల శిష్యురాలు సంచలన కృష్ణ, సమ్మోహన కృష్ణ , గురువు వనశ్రీ రావు శిష్యుడు వసీం రాజ ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మ కళ్యాణి, గురువు వనశ్రీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిని చిన్నతనం నుంచే పిల్లలకు తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. మొదటిరోజు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ పద్మజ రెడ్డి గారి శిష్య బృందం "కాకతీయం" నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమాన్ని కిరణ్మయి బోనాల సమన్వయం చేశారు.



ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.......
**కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్**

# డిజిటల్ జోరు...

▶▶ సర్వం సెల్ ఫోన్ మయం ▶▶ యూపీఐ పేమెంట్స్‌కు ఆదరణ ▶▶ పెరిగిన ఆన్ లైన్ లావాదేవీలు

సిటీబ్యూరో, జూలై 27: గతంలో ఇంటి నుంచి బయటకు వచ్చే ముందు జేబులో పర్సు పెట్టుకొని వచ్చేవాళ్లం. కానీ ఇప్పుడు కాలం మారింది. సాంకేతికత పెరిగి నగరంతో పాటు జిల్లా కేంద్రాలు, శివారు ప్రాంతాలు, గ్రామాల్లోకి సైతం చొచ్చుకు వచ్చింది. వినియోగదారుడి చేతిలో చిల్లిగవ్వలేకపోయినా డెబిట్, క్రెడిట్ కార్డులు లేకపోయినా పర్వాలేదు. చేతిలో సెల్ ఫోన్అందుబాటులో ఉండి, ఖాతాలో డబ్బుంటే చాలు కావాల్సినవి కొనుక్కోవచ్చు. బడ్డీ కొట్టులో సింగల్ టీ మొదలుకొని మాల్స్ వరకు, మార్కెట్లో కూరగాయలు నుంచి జ్యూయలరీ దుకాణంలో కొనుగోళ్ల వరకు డిజిటల్ పేమెంట్లే ఎక్కువగా జరుగుతున్నాయి. ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ లేకుండా ఏ వ్యాపారీ కనిపించడం లేదంటే అతిశయోక్తి కాదు. అంతలా ప్రపంచమంతా డిజిటల్ బాటలో పయనిస్తోంది.

ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ .....

ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ చివరకు తోపుడు బండ్లపై పండ్లు అమ్ముకునే చిన్నచిన్న వ్యాపారులు కూడా ఫోన్ పే, పేటీఎం, గూగుల్ పే తదితర థర్డ్ పార్టీ యాప్ల సాయంతో ఆన్ లైన్ లావాదేవీలు సులభంగా చేస్తున్నారు. తక్కువ సమయంలో సురక్షితమైన చెల్లింపులు జరుగుతుండడంతో వీటికి ఆదరణ లభిస్తోంది. కిరాణా, నిత్య వసర సరుకులు, పెట్రోల్ తదితర సామగ్రి మొదలుకొని మొబైల్, డీటీహెచ్, కేబుల్ రీచార్జ్లు, విద్యుత్, గ్యాస్ బిల్లులు, బీమా, రుణాలు చెల్లిం పులు, నగదు బదిలీలు తదితర అవసరాలన్నింటికీ వీటికే ఉపయోగిస్తున్నారు.

చిల్లర సమస్యకు పరిష్కారం..

డిజిటల్ చెల్లింపుల ద్వారా చిల్లర సమస్యకు పరిష్కారం దొరికినట్లయ్యింది. గతంలో తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి పెద్దనోట్లు ఇస్తే చిల్లర ఇచ్చేందుకు దుకాణాదారులు ఇబ్బంది పడేవారు. ఇప్పుడు ఎక్కడ చూసినా యూపీఐ, ఫోన్ పే ద్వారా పేమెంట్ చేస్తుండడంతో అటు వినియోగదారుడికి, ఇటు వ్యాపారికి ఇబ్బందులు తప్పాయి. దీంతో దాదాపు 70 శాతం మంది డిజిటల్ విధానంలోనే లావాదేవీలు చేపడుతున్నారు.

బ్యాంకుల్లోనూ...

బ్యాంకుల్లో సైతం డిజిటల్ లావాదేవీలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. నగదు లావాదేవీలు చాలా వరకు తగ్గిపోయాయి. ఎవరకి ఎలాంటి అవసర మెచ్చినా నేరుగా బ్యాంకు నుంచే అవతలి వ్యక్తి ఖాతాలకు డబ్బులు ట్రాన్స్ఫర్ చేస్తున్నారు. సగ టున ఒక్కో బ్యాంక్ పరిధిలో రోజుకు లక్షల్లో ఆన్లైన్ పేమెంట్లు జరుగుతున్నట్లు సంబంధిత బ్యాంకు అధికారులు పేర్కొంటు న్నారు. అయితే ఈ క్రమంలో భద్రతకు ప్రాధాన్య మివ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.



రామకృష్ణ, ఎస్ హెచ్ఓ, కార్ఖానా

చెల్లింపులు సులభమయ్యాయి...

ఫోన్ పే అందుబాటులోకి వచ్చిన క్రమంలో ఈ తరహా చెల్లింపులు అధి కంగా జరుగుతున్నాయి. మాకు చిల్లర బెడద తగ్గింది. చేతితో నగదు తీసుకెళ్లాల్సిన పనిలేదు. చెల్లింపుల్లో జవాబుదారీతనం ఉంది. వినియోగదారు లకు, మాకు ఈ విధానం ఎంతో సులభతరం. క్యూ ఆర్ కోడ్ ఉపయోగించి చెల్లింపులు చేయడం తేలికైంది.

– కె. విజయలక్ష్మి, టిఫిన్ సెంటర్ వ్యాపారి

జాగ్రత్తలు తప్పనిసరి.

డిజిటల్ చెల్లింపుల్లో అవసరమైన జాగ్రత్తలపై విని యోగదారులు అవగాహన పెంచుకోవాలి. ము ఖ్యంగా సైబర్ నేరాలపై చైతన్యంవంతం కావాలి. ఫోన్ పే చెల్లింపుల సమయంలో సీక్రెట్ కోడ్ ఇత రులకు ఇవ్వరాదు. తెలియని వ్యక్తులు, బ్యాంక్ సిబ్బంది పేరిట వచ్చే ఫోన్ కాల్స్కు స్పందిం చకూ డదు. ఒకవేళ స్పందించినా ఓటీపీ నంబర్లు చెప్ప కూడదు. వి. రామకృష్ణ, ఎస్ హెచ్ఓ, కార్ఖానా

# మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మ విశ్వాసం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :క్రీడాకారుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొం దించడంతోపాటు తనను తాను రక్షించుకునే విధంగా నమ్మకం కలిగే విధంగా తీ ర్చిదిద్దాలని తెలంగాణ స్టేట్ లెవెల్ ,తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్, సరూర్నగర్ స్టేడియం , ట్రెజరర్ ,మారుతి వరప్రసాద్ అన్నారు. తైక్వాండో సీనియర్ ,సబ్ జూనియర్ 2025 పోటీలు శనివారం , జరిగాయి. ఈ సందర్భంగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. అనంతరం జనరల్ సెక్రెటరీ , వహాజ్ అలీఖాన్,వర్కింగ్ అధ్యక్షులు ,గుర్రం కృష్ణ ,మాట్లాడుతూ పి ల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని వారు సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 800 మంది పాల్గొనగా విజేతలకు మహేశ్వర్, ,టెక్నికల్ కమిటీ చైర్మన్ ,నరసింహా, కృష్ణ , వంశీ , వెంకటేశం ,మెమోంటోలు, సర్టిఫికేట్లు అందజేశారు.

# ప్రముఖ నటి ప్రణీత చేతుల మీదుగా స్విఫ్ట్‌లిఫ్ట్ గ్రాండ్ లాంచ్ - 2025




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: దేశీయ ఐటీ రంగంలో వేగంగా ఎదుగుతున్న సంస్థల్లో ఒకటిగా కామెల్ క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెద్ద దుమారం రేపుతోంది. సీఈఓ ఈ. మహేష్, ఎండీ సీ. రామ్ నేతృత్వంలో ప్రారంభమైన ఈ సంస్థ, కేవలం 4 మంది టీమ్ తో మొదలై ఈ రోజు 421 మందికి పైగా ఉద్యోగులతో పెద్ద కంపెనీగా ఎదిగింది. ఇది భారతీయ స్టార్టప్ రంగంలో ఒక గొప్ప మైలురాయి. సర్వీస్ బేస్డ్, ప్రోడక్ట్ బేస్డ్ రంగాల్లో పని చేస్తున్న ఈ కంపెనీ ఇప్పుడు కొత్తగా బైక్ టాక్సీ అప్లికేషన్ "స్విఫ్ట్‌లిఫ్ట్" ద్వారా మార్కెట్‌లోకి అడుగుపెట్టబోతోంది. ఈ అప్లికేషన్ ఉబెర్, రాపిడో, రాకెట్ వంటి దిగ్గజ సంస్థలతో పోటీపడే విధంగా రూపుదిద్దుకుంది. ఈ కంపెనీ లక్ష్యం %–% భారతదేశం నుండే ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజాలను ఎదగించాలనే సంకల్పం. "నా లక్ష్యం, నా కంపెనీ" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఈ సంస్థ, ప్రామాణికత, నూతనత, నిబద్ధతతో అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రాండ్ లాంచ్ ఈవెంట్ ఏ పార్క్ హోటల్, హైదరాబాద్ ఈ విజయాన్ని జరుపుకోవడానికి కామెల్ క్యూ వారి కొత్త అప్లికేషన్ స్విఫ్ట్‌లిఫ్ట్ ను హైదరాబాద్ లోని పార్క్ హోటల్ లో ఘనంగా ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి ప్రణీత ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉపసంహారం– కామెల్ క్యూ ఒక సాధారణ స్టార్టప్ కాదు %–% ఇది ఒక మూవ్‌మెంట్. యువతకు ప్రేరణనిచ్చే సంస్థగా, దేశానికి గర్వకారణంగా నిలుస్తోంది. స్టార్టప్ ప్రపంచంలో మరో విజయగాథ రాయడానికి సిద్ధమవుతోంది.

# హనుమాన్ నగర్‌లో ఘనంగా 'బోనాల ఉత్సవాలు'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి హనుమాన్ నగర్ లో ఆదివారం బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నల్లపోచమ్మ ఆలయానికి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారి కి బోనం సమర్పించారు. హనుమాన్ నగర్, జెడ్ టీఎస్ గ్రౌండ్ పరిసరాలు భక్తుల రాకపో

## భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించిన భక్తులు




కలతో సందడిగా మారింది. సమీప ప్రాంతా ల్లోని ప్రజలు భక్తిశ్రద్ధలతో దేవాలయాలకు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయా ప్రాంతాల్లో డప్పు చప్పుళ్ళతో సందడి వాతా వరణం నెలకుంది. నల్లపోచమ్మ దేవాలయం వద్ద ఆలయ కమిటీ అధ్యక్షుడు మేకల మో హన్ యాదవ్ దంపతులు, కుటుంబీకులు అమ్మవారికి బోనం సమర్పించారు.



అనంత రం ఆయన అమ్మవారి పూజలో పాల్గొని ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా మేకల మోహన్ యాదవ్ మాట్లాడు తూ..బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృ తికి సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. అమ్మవారి దయతో బాగా వర్షాలు కురిసి తెలంగాణ రాష్ట్రమంతటా పాడి పంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నానని ఆయన తెలిపారు.

# అగర్వాల్ సమాజ్ సభ్యులందరికీ ప్రివిలేజ్ కార్డ్‌లు



▶▶ అగర్వాల్ సమాజ్ తొలి సర్వసభ్య సమావేశం

▶▶ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా వెల్లడి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :అగర్వాల్ సమాజ్ సభ్యులందరికీ ప్రివిలేజ్ కార్డ్‌లు అందించనున్నట్లు తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా వెల్లడించారు. సమాజ్ తెలంగాణ కేంద్ర కమిటీ సభ్యులు, శాఖ కార్యవర్గ సభ్యుల అత్యవసర మొదటి ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఆదివారం మహారాజా అగ్రసేన్‌జీ పూజతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా అనిరుధ్ గుప్తా అందరికీ స్వాగతం పలికారు. అనంతరం ఐదుగురు సలహాదారులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర కమిటీ సభ్యత్వ రుసుమును సంవత్సరానికి రూ. 350 నుండి రెండు సంవత్సరాలకు రూ. 21 కి తగ్గిస్తూ ఆమోదం తెలిపింది. ఇకపై సభ్యత్వ రుసుమును మార్చే అధికారం కేంద్ర కమిటీకి ఉంటుందన్నారు. అగర్వాల్ సమాజపు ఎన్నికల్లో కేంద్ర కమిటీ పదవీ విరమణ చేసిన అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడితో పాటు, శాఖల పదవీ విరమణ చేసిన అధ్యక్షులకు కూడా ఓటు హక్కు కల్పించే ప్రతిపాదనను ఆమోదించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డా. అంజనీ కుమార్ అగర్వాల్, డా. చంద్రకాంత్ దకోటియా, హరీష్ గుప్తా, బద్రీ విశాల్ బన్సల్, వినోద్ అగర్వాల్. ఈ కార్యక్రమంలో సలహాదారులు డా. అంజనీ కుమార్ అగర్వాల్, డా. చంద్రకాంత్ దకోటియా, హరీష్ గుప్తాలను సత్కరించారు. డాక్టర్ సీమా అగర్వాల్ వేదికను సమన్వయించి, గత సమావేశపు నివేదికను సమర్పించి ఆమోదం పొందారు. ముఖ్య చర్చలు, తీర్మానాలు, అనేక కీలక అంశాలపై చర్చించి, ప్రతిపాదనలను వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. అనంతరం అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ ప్రారంభంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రూపేష్ కుమార్ అగర్వాల్, సహ కార్యదర్శి డా. సీమా జైన్, కోశాధికారి అచల్ గుప్తా, సలహాదారులు డా. అంజనీ కుమార్ అగర్వాల్, డా. చంద్రకాంత్ దకోటియా, హరీష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# విజయ మాధవి బోనాల కళా వేడుక...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : విజయ మాదవి సేవా సాంస్కృతిక అకాడమీ తెలంగాణ బోనాల ఉత్సవాలు జరి గాయ్. పదో తరగతి ప్రతిభ చూపిన స్టూడెంట్స్ కు అవార్డ్స్ ఇచ్చారు.16 మంది గురువులను శిష్యులను ను సత్కరించి అవార్డులు ప్రధానం చేశారు.ఓలేటి పార్వతీశం సినీ యాక్టర్ బాలాజీ మిమిక్రీ రమేష్ అను ప్రసాద్ కబీర్ రఫీ అతి ధులుగా హాజరయ్యారు.

# నేడు హెపటైటిస్ దినోత్సవం

## హెపటైటిస్ దాడి ఆగదు - ముందస్తు పరీక్షలతోనే రక్షణ!



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హెపటైటిస్ వైరస్‌లు ఐదు ముఖ్యమైన రకాలుగా ఉన్నాయి. ఎ,బి,సి,డి, ఇ. హెపటైటిస్ ఎ,ఇ సాధారణంగా కలుషితమైన ఆహారం లేదా నీటి ద్వారా వ్యాపిస్తాయి. ఇక హెపటైటిస్ బి సి మాత్రం సోకిన వ్యక్తుల రక్తం లేదా శరీర ద్రవాల ద్వారా సంక్రమిస్తాయి. హెపటైటిస్ బి, సి లో అత్యంత ప్రమాదకరం ఏమిటంటే, ఇవి చాలా సంవత్సరాల పాటు ఎటువంటి లక్షణాలు లేకుండా శరీరంలో ఉండి, నిశ్శబ్దంగా కాలేయాన్ని తీవ్రంగా దెబ్బతీస్తూ ఉంటాయి. దీనివల్ల గుర్తించడానికి ఆలస్యం అవుతుంది.హైదరాబాద్, బంజారా హిల్స్‌లో కేర్ హాస్పిటల్స్ క్లినికల్ డైరెక్టర్ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ డాక్టర్ ఆకాష్ చౌదరి మాట్లాడుతూ, "హెపటైటిస్ బి లేదా సి వైరస్ సోకిన చాలా మందికి ఆ విషయం గురించి తెలియకపోవడం చాలా పెద్ద సమస్య. వారు ఆసుపత్రిలో చేరే సమయానికి వారి కాలేయం అప్పటికే తీవ్రంగా దెబ్బతినిపోతుంది. అయితే సాధారణ స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ఈ వ్యాధిని ముందుగానే గుర్తించవచ్చు.ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలి. ముందస్తు నిర్ధారణ వల్ల ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు.నివారణ , చికిత్స రెండూ ఇప్పుడు సులభంగా అందుబాటు లో ఉన్నాయి. కాలేయాన్ని రక్షిస్తూ,వైరస్‌ను నియంత్రించే దీర్ఘకాలిక మందులతో హెపటైటిస్ బిని ప్రభావవంతంగా నియంత్రించవచ్చు. ఒకప్పుడు చికిత్సకు కష్టంగా భావించిన హెపటైటిస్ సి కూడా ఇప్పుడు నోటి ద్వారా తీసుకునే మందులతో దాదాపు అన్ని సందర్భాల్లో పూర్తిగా నయం చేయగలుగుతోంది. ఈ చికిత్సలు భారత్‌లో అందుబాటులో ఉండటం తో ఇప్పటికే వేలాది మంది రోగులు పూర్తిగా కోలుకున్నారు. టీకాలు వేయించడం అనేది ఎంతో శక్తివంతమైన నివారణా చర్య. హెపటైటిస్ బి వ్యాక్సిన్ చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఇది నవజాత శిశువులకు అలాగే ప్రమాదంలో ఉన్న పెద్దలందరికీ ఇవ్వాలి.ప్రజలు స్టెరిలైజ్ చేయని వైద్య పరికరాలు, సూదులు లేదా రేజర్లు ఇతరులతో పంచుకోకూడదు. అలాగే హెపటైటిస్ ఎ,ఈ నుంచి రక్షణ కోసం శుభ్రమైన ఆహారం సురక్షితమైన తాగునీటి పద్ధతులు పాటించాలని డా. ఆకాష్ పేర్కొన్నారు.కేర్ హాస్పిటల్స్‌లోని నిపుణులు కాలేయ సంబంధిత సమస్యలను సమయానికి గుర్తించి చికిత్స పొందేందుకు క్రమం తప్పకుండా కాలేయ తనిఖీలు హెపటైటిస్ స్క్రీనింగ్ చేయించుకోవాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా కాలేయ వ్యాధి, రక్త మార్పిడి లేదా అధిక ప్రమాదకర ప్రవర్తనల చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా ఈ పరీక్షలు చేయించుకోవాలి. కాలేయ ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఆసుపత్రి తరచూ కమ్యూనిటీ కార్యక్రమాలు,ఆరోగ్య శిబిరాలు,రోగి విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తోంది .మద్యపానాన్ని నివారించడం,ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం,సురక్షితమైన లైంగిక సంబంధాలను పాటించడం,టీకాలు వేయించుకోవడం వంటి సాధారణ జీవనశైలులు మన కాలేయాన్ని రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. హెపటైటిస్ ఎప్పుడూ లక్షణాలతోనే బయటపడదు. అయితే దీన్ని నివారించవచ్చు, చికిత్స చేయవచ్చు, ముఖ్యంగా తొందరగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయడం కూడా సాధ్యమే" అని డాక్టర్ ఆకాష్ పేర్కొన్నారు. ఈ ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా, ప్రతి ఒక్కరూ తమ కాలేయ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా పరిగణించా లని కేర్ హాస్పిటల్స్ విజ్ఞప్తి చేస్తోంది. లక్షణాల కోసం ఎదురుచూడకండి, వెంటనే పరీక్షలు చేయించుకోండి, టీకాలు వేయించుకోండి, హెపటైటిస్ లేని భవిష్యత్తు సాధ్యమే ,కాని మనం ఇప్పుడే జాగ్రత్తపడితే మాత్రమే

## ముగిసిన కొరియోగ్రఫీ వర్క్‌షాప్

### మూడు రోజులలో 100మందికి పైగా శిక్షణ





రవీంద్ర భారతి, జూలై 27 : తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతి సౌజన్యంతో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన కొరియోగ్రఫీ, కొత్త ఆలోచనలుపై వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ కొరియోగ్రఫర్ , గురువు వనశ్రీ రావు, సంచలనడాన్స్ ఆఫ్ స్కూల్ అధ్యక్షురాలు పద్మ కళ్యాణి పాల్గొని ప్రసంగించారు. గత మూడు రోజులుగా నిర్వహించిన వర్క్ షాప్ దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం సంతోషదాయకమన్నారు. యువతకు కొరియోగ్రఫీ పై కొత్త ఆలోచనలు మార్గదర్శకం చేశామని వివరించారు. కొరియోగ్రఫీ పై మెలకువలను వివరించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి యువతకు అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు.

సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. యువతను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షురాలు కిరణ్మయి మాట్లాడుతూ.. కొరియోగ్రాఫ్ పై కొత్త ఆలోచనలు యువతకు తెలియజేయడం కోసమే మూడు రోజుల పాటు వర్క్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు దాదాపు 100 మంది పైగా విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందాలని తెలిపారు. కార్యక్రమంలో వసీం రాజ, హేమ సాయి, శారద తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్‌మెంట్ వాసుల సమస్యలను అధికారులు పరిష్కరించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు కార్పొరేటర్ గడ్డ మహాలక్ష్మి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి స్వయంగా ప్రజల చెంతకే వెళ్తున్నారు. ఈ మేరకు ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్ లోని స్ట్రీట్ నెంబర్ 11 లో ఉన్న అపార్ట్మెంట్ కమిటీలు, నివాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అపార్ట్మెంట్ వాసులు తమ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కార్పోరేటర్ కు ఏకరువు పెట్టారు. వెంటనే మున్సిపల్ అధికారులకు ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో సమస్యాత్మకంగా ఉన్న మట్టి కుప్పలను, ట్రాఫిక్ పోలీస్ల తో చర్చించి రోడ్లమీద పార్కు చేసిన వాహనాలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, జాకీ, జైస్వాల్, సాయి, ఎస్ ఎఫ్ ఏసతీష్, రామ్ కి ప్రతినిధి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రి వివేకానంద దంపతులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేకానంద్ సతీ సమేతంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. అలయ కార్యనిర్వహణాధికారి యన్. లావణ్య, చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ , ధర్మకర్తలు ఆలయ అర్చకులచే మంత్రి దంపతులను సాంప్రదాయ పూర్వక పూర్ణకుంభ స్వాగతము పలికినారు. అనంతరము శ్రీ స్వామి వారి వద్ద దంపతుల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనము, శేష వస్త్రములు, ప్రసాదములు ఇచ్చి సన్మానించినారు. కార్యక్రమములో ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివస్, పూల నాగరాజు, కొండ్ర సంతోష్ కుమార్, ఎనుముల రవీందర్ రెడ్డి, నారాయణ్ దుర్గా రెడ్డి, శ్రీమతి యం. రాజేశ్వరి, ఎక్స్ అఫీషియో మెంబర్ అర్చక శ్రీ ఎస్. అంబా ప్రసాద్ లు పాల్గొన్నారు.

## వైభవంగా బతుకమ్మ కుంట శ్రీ రేణుకా ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు

### విశేషంగా హాజరైన భక్తులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు

### అతిధులను సత్కరించిన ఆలయ కమిటి చైర్మన ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ బతుకమ్మకుంట సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో గ్రామస్తులు, కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలకు పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్ తగిన ఏర్పాట్లు చే శారు. ఉత్సవాలను పురస్కరించుకొని పలువురు ప్రజాప్రతినిధుల, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆలయానికి విచ్చేసి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన అతిధులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని చంద్రకాత్‌గౌడ్ మాట్లాడుతూ సాహెబ్‌నగర్ గ్రామ పెద్దలు, గౌడ సంఘం నాయకులు, భక్తుల సహకారంతో అమ్మ వారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని, అమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, బాలరాజు, శ్రీనివాస్, సతీష్, కాశీనాద్, అశోక్‌సింగ్, వెంకటేష్ పాల్గొన్నారు. ఉత్సవాల నిర్వహణకు సహకరించిన పోలీస్‌సిబ్బందికి, జిహెచ్ఎమ్‌సి సిబ్బందికి ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ చంద్రకాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్ర మంత్రులను కలిసిన హిందీ ప్రచార సభ ప్రతినిధుల బృందం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం ఢిల్లీలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర రోడ్డు, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి, విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, హోరీం మంత్రిత్వ శాఖలోని కేంద్ర అధికార భాష

అధికారులను, సెంట్రల్ హిందీ డైరెక్టరేట్ (న్యూఢిల్లీ) అధికారులను కలిసి వారికి హిందీ ప్రచార సభ కార్యక్రమాలను వివరించారు.హిందీ ప్రచార సభ స్థాపించి 90 సంవత్సరాలు అయిందని, ఇప్పటి వరకు హిందీ ప్రచార. సభ పరీక్షల ద్వారా లక్షల మంది విద్యార్థులు

హిందీ పరీక్షలలో పాల్గొని హిందీ భాషను నేర్చుకున్నారని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో

వేల మంది హిందీ టీచర్ శిక్షణ పొంది ప్రభుత్వ, ప్రవేటు ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా స్థిరపడ్డారని గుర్తు చేశారు . హిందీ ప్రచార సభ హైదరాబాద్ ద్వార వెలువడే వివరణ పత్రికకు ఈ ఆగస్టు నాటికి 50 సంవత్సరాలు

పూర్తి కావస్తోందని తెలిపారు. దీనికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, రామ్మోహన్ నాయుడులు హిందీ

భాషేతర ప్రాంతాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో హిందీ ప్రచార సభ హైదరాబాద్

గత 90 సంవత్సరాలుగా హిందీ భాషకు చేస్తున్న కృషికి అభినందిస్తూ హిందీ ప్రచారసభ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా తమ వంతు సహాయ

సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రులు, కేంద్ర అధికార భాష శాఖ అధికారులు, సెంట్రల్ హిందీ డైరక్టరేట్

(ఢిల్లీ) అధికారులు, హిందీ ప్రచార సభ ప్రతినిధుల బృందానికి తెలిపారు. ఈ సందర్భంగా హిందీ సేవా సదన్ మహా విద్యాలయం ద్వారా సి.బి.ఎస్.ఇ. బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించబడే పాఠశాలలో 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు హిందీలో పోటీ పరీక్షలకు సంబంధించిన బ్రోచర్ ను కేంద్ర విమానయాన మంత్రి

రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్. గైబువల్లి, న్యాయ సలహాదారులు జె. వెంకట రామనరసింహా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ అధ్యక్షుడు సి.ఎల్. నాయుడు, సభ్యులు రమాదేవి, రవిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆనందకరమైన ఆరోగ్యమే మహాభాగ్యం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రకృతి వైద్యంతో పలు రకాల ఉపయోగాలు. ... ఘనంగా ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు మనిషి ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఆరోగ్యం గా ఉండటమే మహాభాగ్యం అని పలువురు వత్తలు అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం.. గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు శనివారం ఘనంగా జరిగింది. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రముఖ మోటివేటర్ మంద దామోదర్ మాట్లాడుతూ మనిషి సక్సెస్ కు అంతం లేదని, హ్యాపీనెస్ తో కూడిన సక్సెస్ సాధించేవరకు కృషి చేస్తూనే ఉండాలని అన్నారు. ధ్యానం, మెడిటేషన్ ,యోగ లను నిత్య జీవితంలో అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. మనిషి తుది శ్వాస విడిచే వరకు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రకృతి నియమాలను పాటించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త బొజ్జా బిక్షమయ్య సూచించారు. ప్రముఖ ప్రకృతి వైద్యులు టి వెంకన్న, పిసి వి స్వామి, ఎల్ వెంకన్నలు మాట్లాడుతూ ప్రకృతి వైద్యంతో పలు రకాల రుగ్మతలను రూపుమాపణమే కాకుండా దీర్ఘకాల వ్యాధులకు చికిత్సలను అందించవచ్చు అని అన్నారు. ప్రముఖ ఆక్యుపెం చర్ డాక్టర్ సుభాష్ మాట్లాడుతూ భారతీయ ప్రాచీన వైద్య చరిత్రలో ఆక్యుపంచరకు ఒక ప్రముఖ స్థానం ఉందని, దాని ద్వారా పలు రకాల వ్యాధులకు చికిత్సలు



అందించవచ్చని అన్నారు. గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సీఎం డి సయ్యద్ ఇమామ్, డైరెక్టర్లు నరసయ్య, వీరారెడ్డి లు మాట్లాడుతూ ప్రకృతి ఆరోగ్య నియమాల ద్వారా ఓవర్ వెయిట్ ను తగ్గించుకున్నామని తెలిపారు. 40 రోజులపాటు ఫిట్ ఇన్ 40 కార్యక్రమాన్ని నిర్వహించి కఠోర దీక్షతో ప్రకృతి సహజ సిద్ధంగా వైద్య విధానాలను అవలంబిస్తూ ఆరోగ్య సమస్యలను పరిష్కరించామని వారు తెలిపారు. ఫిట్ ఇన్ 40 కార్యక్రమంలో పాల్గొన్న కె వెంకటేశ్వర్లు కాకునూరు సుధాకర్ జైపాల్ రెడ్డి సలీం సరిత కోటేశ్వరరావు తదితరులను ఈ సందర్భంగా సత్కరించి సన్మానించారు.

# పదవతరగతి ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సన్మానించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితా పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లోని ప్రజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థి పదవతరగతి పరీక్షలో 589 మార్కులు సాధించిన విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐ ఓ జీ టీ

చారిటబుల్ ట్రస్ట్ వారి రూ.25,000/- వేల రూపాయలు చెక్కును కార్పొరేటర్ లిరజితా పరమేశ్వర్ రెడ్డి చేతుల ద్వారా విద్యార్థికి బహుకరించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ - ఉప్పల్ ప్రజ్ఞాన్ విద్యార్థి మాస్టర్ వలిపే రామ్ చేతన్ పదవతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించి తమ పాఠశాలతో పాటు ఉప్పల్ కి మంచి పేరు తీసుకొచ్చారని కొనియాడారు. విద్యార్థులు చేతన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజ్ఞాన్ యాజమాన్యం నాణ్యమైన విద్యనందిస్తూ ఉత్తమమైన ఫలితాలు సాధిస్తుందని పేర్కొన్నారు.విద్యార్థి తల్లిదండ్రులైన శ్రీమతి వలిపే సత్యనీలిమ, శ్రీ వలిపే లక్ష్మీ నరసింహ రావు గార్లను అభినందించారు.విద్యార్థి అభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రశంసనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో

ఐ ఓ జీ టీ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ శ్రీ దుబ్బ లక్ష్మారెడ్డి గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఈవిధంగా ప్రతిభ కనబరిచిన వారిని మా ట్రస్ట్ ఎప్పుడూ ప్రోత్సహిస్తుందని వారి యొక్క పైచదువులకు సహాయ సహకారాన్ని అందిస్తుందని విద్యార్థులు పట్టుదలతో చదువుకుని మంచిపేరు తెచ్చుకోవాలని ప్రసంగించారు.మరియు పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా కృషితో అనుకున్నది సాధించాలని పట్టుదల ఉంటే ప్రతి ఒక్కరూ ఏదైనా చేయగలరని అనుకున్న గమ్యాన్ని చేరవచ్చునని విద్యార్థులను ఉత్తేజపరుస్తూ మాట్లాడారు.కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి జెట్ట సుధాకర్ గారు, జనరల్ సెక్రటరీ గోనె ప్రభాకర్ రెడ్డి గారు, సంస్థ సభ్యులు మేకల రాంచందర్ రెడ్డి, మేకల రంగారెడ్డి గార్లు మరియు ప్రజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వీర వందనం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉమర్ అలీషా రూరల్ డేవలప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవనది ఫౌండేషన్, వారధి ఫౌండేషన్,మహిళాశక్తి షోషల్ ఆర్గనైజషన్ సంయుక్తగా భారతదేశ సైన్యంలో యుద్ధంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన వీర జవాన్లను వీర జవాన్ల కుటుంబాలను వీరవందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . జీవన దీ ఫౌండేషన్ నుంచి పవిత్ర పుష్కర నదుల పురస్కారాలు ప్రధానం చేయడం జరిగింది 20 మంది వీర జవాన్లను సన్మానించిన సద్గురు శ్రీ డాక్టర్ ఉమరాలిశా స్వామి ఈ కార్యక్రమం శ్రీ త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో జరిగింది ఈ కార్యక్రమానికి 200కు పైగా వీర జవాన్ల కుటుంబ సభ్యులు ఇచ్చేశారు వారికి ధన్యవాదాలు తెలియ జేస్తున్న జీవనది ఫౌండేషన్ వారధి ఫౌండేషన్ మహిళా శక్తి షోషల్ ఆర్గనైజేషన్

## అమ్మవారికి బోనాలు..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : మన్విత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న ఫౌండేషన్ అధినేత్రి నాగేంద్ర కృష్ణకుమారి , మన్విత్.



# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధి లోని హిల్ టాప్ కాలనీలో నిర్వహిం చిన మహంకాళి బోనాల వేడుకకు ఆమె హజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ దంపతులు అమ్మవార్ల ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు తీసుకున్నారు. ప్రత్యేక పూజకు హజరైన కార్పొరేటర్ దంపతులను ఉత్సవ కమిటీ నిర్వాహకులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మ వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బైరు అనిల్, సిద్ధి రాములు, నర్సింగ్, మర్రి శీను, ప్రేమ్ కుమార్, అశోక్ యాదవ్,సతీష్,శంకర్, మల్లేష్, సిద్ధులు, సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# అమర జవాన్లకు ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ అశ్రునివాళి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : కార్గిల్ విజయ్ దివస్, జూలై 26 ను పురస్కరించుకొని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ యాజమాన్యం ఘనంగా అమర జవాన్లకు అశ్రు తర్పణ నివాళులు అర్పించారు. ఈ మేరకు 533 మంది కార్గిల్ అమర జవాన్ల పేర్లతో 8.5 అడుగుల స్మారక చిహ్నాన్ని పాఠశాలలో ఏర్పాటుచేసి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మణికొండ స్మారక చిహ్నానికి పుష్పగుచ్ఛాలతో నివాళులు అర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన జవాన్ల పట్ల తన ప్రగాఢ గౌరవాన్ని తెలుపుతూ బాగోద్వేగాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, సిబ్బంది సైతం అమరులకు పుష్పాలతో నివాళులు అర్పించారు. కరస్పాండెంట్ కట్ట ప్రభాకర్ రావు, డీన్ రామానుజుల, ప్రిన్సిపల్ రేఖా రావు, ఫాతిమా ఖాజీంలు పాల్గొని విద్యార్థులకు దేశభక్తిపై దిశా నిర్దేశం చేశారు. అమరుల స్మారక చిహ్నాన్ని రూపొందించడంలో శ్రద్ధ చూపిన బండారు యోగిత, కళా విభాగానికి చెందిన సభేర ఫాతిమా, కళ్యాణ్ లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాగార్జున ఎనక్లేవ్ లోని ఉప్పలపాటి శ్రీకాంత్ నివాసంలో డివిజన్ పరిధిలోని పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు నడుమ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కేక్ కట్ చేశారు. భారీ గజమాలతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను సన్మానించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, కార్యకర్తలు పూల మొక్కలు అందించి మిఠాయిలు తినిపించి శాలువాతో సత్కరించారు.శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కల్ బర్డ్ సింగిల్ విండో సదుపాయాన్ని ప్రారంభించిన తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ కల్ బర్డ్ సింగిల్ విండో – 5 రీజియన్స్ భవనాన్ని ఆదివారం అధికారికంగా ప్రారంభించింది.ఈ కొత్త సదుపాయం తెలంగాణ రాష్ట్రం, పరిసర రాష్ట్రాలలో పౌల్ట్రీ రంగానికి మౌలిక సదుపాయాలు, ఆపరేషనల్ సామర్థ్యం పెంపు దిశగా ఎంతో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, నల్లగొండ మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, టిపిఎఫ్ అధ్యక్షుడు కాసర్ల మోహన్ రెడ్డి, పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బాయాస్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ..పౌల్ట్రీ పరిశ్రమ పితామహుడు బీవీ రావు పౌల్ట్రీ పరిశ్రమకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. పౌల్ట్రీ రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. విద్యుత్ సబ్సిడి, రైతులు నిర్మించే షెడ్ పర్మిషన్ విషయాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం టిపిఎఫ్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ,ఈ భవనం కేవలం ఓ మౌలిక సదుపాయమే కాక ఏకతత్వానికి, అభివృద్ధికి, ఫెడరేషన్ పౌల్ట్రీ రైతులను శక్తివంతం చేయాలన్న అంకితభావానికి ప్రతీక అన్నారు. ఇది 'కల్ బర్డ్ మార్కెటింగ్'కు కేంద్ర బిందువుగా మారి పారదర్శకత, సమర్థత కలిగిన సేవలను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు. పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బాయాస్ మాట్లాడుతూ,సుస్థిర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రయాణంలో ఇది ఒక కొత్త అధ్యాయానికి శ్రీకారం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ మాజీ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్ రావు, ఏపీ ఎఫ్ ఎఫ్ మాజీ అధ్యక్షుడు సుధాకర్, ఎన్ ఈ సి సి హైదరాబాద్ జోన్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి లతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ పౌల్ట్రీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సేవలో మెరిసిన మహంకాళి ట్రాఫిక్ పోలీస్ అధికారులకు అభినందనలు - ఏసిపి శంకర్ రాజు





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : శనివారం సాయంత్రం సుమారు 19:30 గంటల ప్రాంతంలో ఘన్మండి ఎక్స్ రోడ్స్ వద్ద ఒక కారుకు అకస్మాత్తుగా టైరు పంక్చర్ అయ్యింది. అప్పుడు కుండపోత వర్షం పడుతుండగా, ఆ కుటుంబం సడెన్‌గా ఆపదలో చిక్కుకుంది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మహంకాళి నుంచి ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ఉన్న ఇద్దరు అధికారులు జకీర్‌ఉద్దీన్ ఏ ఆర్ పి సి మరియు నవీన్ ఏ ఆర్ పి సి వెంటనే స్పందించి, వర్షాన్ని పట్టించుకోకుండా ఆ కుటుంబానికి సహాయంగా నిలిచారు. వారు స్వయంగా టైరు మార్చి ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా పరిస్థితిని నియంత్రించారు. వారు చేసిన ఈ సేవ కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా మానవత్వంతో కూడిన స్పందన అని వీరి నిస్వార్థ సేవను గౌరవిస్తూ, ట్రాఫిక్– నార్త్ జోన్‌కి చెందిన జి. శంకర్ రాజు, ఏసీపీ మరియు మహేశ్ ఆర్.ఎస్.ఐ ట్రాఫిక్ పీఎస్ మహంకాళి పోలీస్ సిబ్బంది సమక్షంలో వీరిని సత్కరించారు. వీరి ధైర్యవంతమైన మరియు బాధ్యతాయుతమైన చర్యలు నిజంగా ప్రతి అధికారికి ప్రేరణగా నిలుస్తాయి అని వీరి పేర్లు గుడ్ సమారిటన్ అవార్డు కి ప్రతిపాదించబడుతున్నాయి, ఇది వారి సేవా భావనకు మంచి గుర్తింపుగా నిలుస్తుంది ఏసిపి శంకర్ రాజు తెలిపారు.

## రైల్వే ఉద్యోగి చిలుక స్వామికి యూఎస్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

### ఉత్తమ సేవలకు గౌరవ డాక్టరేట్ పురస్కారం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కోపరేటివ్ సోసైటీ అధ్యక్షునిగా సేవలు అందజేస్తున్న చిలుకు స్వామి ని యూఎస్ యూనివర్సిటీ హానర్ ఆఫ్ డాక్టర్ అవార్డు ప్రధానం చేశారు.గోవాలో యూఎస్ యూనివర్సిటీ పురస్కారోత్సవ కార్యక్రమంలో స్వామికి ఈ గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఆలేరు మండలం షారాజిపేట గ్రామ నివాసి అయిన స్వామి ఒకవైపు రైల్వే ఉద్యోగిగా పనిచేస్తూనే గ్రామంలో ఎయిడ్స్ పట్ల అవగాహన రక్తదానం, శ్రమదానం, శిబిరాలు నిర్వహిస్తూ గ్రామ యువకులను చైతన్య పరుస్తున్నారు. వీరిసేవలను గుర్తించిన"యూ. ఎస్ యూనివర్సిటీ గ్రీన్ అచీవ్మెంట్ అవార్డు 2025 హానర్ ఆఫ్ డాక్టరేట్ "ను అందజేసింది. చిలుక స్వామికి ఈ గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల పలువురు రైల్వే ఉద్యోగులు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ఎకోపాట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నేడు గచ్చిబౌలి స్టేడియంలో 4కె ఎకో వాక్ 2025




హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఎకోపాట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నేడు గచ్చిబౌలి స్టేడియంలో 4కె ఎకో వాక్ 2025 నిర్వహించనున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ఏర్పడే పొల్యూషన్‌పై అవగాహన గురించి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిజిపి డాక్టర్ జితేందర్ ఐపిఎస్, డైరక్టర్ జనరల్ డిఆర్‌డిఓ యు. రాజాబాబు డిఎస్, ఈకార్యక్రమానికి పాల్గొంటున్న వారు డైరెక్టర్ ఎఎస్ఎల్ , డిఆర్‌డిఓ బివి పాపారావు డిఎస్, సైంటిస్ట్ ఎఎస్ఎల్ డిఆర్‌డిఓ డాక్టర్ కె. వీరభద్రం, హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్, అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాసులు ఐపిఎస్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కమిషనర్ మల్కా కొమరయ్య ఎమ్మెల్సీ, ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్ పైడేశ్వర్‌రావు యాదవ్, తెలంగాణ హాస్పిటల్స్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్‌గౌడ్, యశోదా హాస్పిటల్స్ ఎండి డాక్టర్ ఎ. లింగయ్య, ఎన్విరాన్‌మెంటలిస్ట్ ప్రకృతి వరం ప్రసాద్, టాలీవుడ్ యాక్టర్ బాలాదిత్య తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈరోజు ఉదయం 7గంటలకు ప్రెస్‌మీట్, ఉదయం 7.15 నిమిషాలకు ఇనాగరేషన్ శర్మనీ, ఉదయం 7.20 వక్తల ప్రసంగాలు, ఉదయం 8.00 గచ్చిబౌలి స్టేడియంలో వాక్, ఉదయం 9.15 లకు సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ జరగనున్నాయి. ఈకార్యక్రమానికి హాజరు కావాలనే వారు ఈ కింది ఫోన్ నెంబర్‌లో సంప్రదించగలరు. 7235891456.

## ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు



సీతాఫలమండి మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని 5వ డివిజన్లలో ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. ఇష్టానుసారంగా నిర్మాణాలు, అ నిర్మాణాల ఫిర్యాదులపై అధికారులు, పరిశీలనలపై వెళ్తే స్థానిక చోటా మోటా నాయకుల బెదిరింపులు ఇవన్నీ కాకా పైనుండి (ఎం.ఎల్.ఏ) మనుషులమని చెప్పుకుంటూ అధికారులకు బెదిరింపులు. అందుకే ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికి అయినా ఉన్నత అధికారులు వెంటనే ఇట్లాంటి నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# హెపటైటిస్ వ్యాక్సిన్లు తప్పనిసరిగా తీసుకోవాలి

## డా. శ్రీకాంత్ అప్పసాని, (కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ కిమ్స్ హాస్పిటల్స్)




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హెపటైటిస్ వ్యాధిని నిర్లక్ష్యం చేయడం వలన అనేక మంది మరణిస్తున్నారు. ఈ మరణాల్లో ఎక్కువగా 55 సంవత్సరాల లోపు ఉన్నవారే ఎక్కువగా ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల ఒక రకమైన హెపటైటిస్ వ్యాధి సోకుతుంది. దీనిని నిర్లక్ష్యం కారణంగా లివర్ ఫెయిల్యూర్ అవుతుంది. దీంతో మరణించే వారి సంఖ్య నానాటికి పెరిగిపోతోంది. హెపటైటిస్ ఎన్ని రకాలు?: హెపటైటిస్ ఏ,బి,సి,డి ,ఈ అనే ఐదు రకాల వైరల్ హెపటైటిస్ లు ఉన్నాయి. 5 రకాల వైరస్‌ల ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుంది. వీటన్నిటిలోనూ, హెపటైటిస్ ఏ, ఈ కలుషితమైన నీరు లేదా ఆహారం ద్వారా వ్యాపిస్తాయి, హెపటైటిస్ బి,సి లు సాధారణంగా రక్త మార్పిడి లేదా లైంగిక సంపర్కం ద్వారా వ్యాపిస్తాయి. హెపటైటిస్ డి అనేది హెపటైటిస్ బి ఉన్నవారిలో మాత్రమే వస్తుంది. ప్రపంచ వ్యాప్తం గా 187 దేశాలలో ఒక కోటి 30 లక్షలమంది హెపటైటిస్ కారణంగా చనిపోయారు. వీరిలో 87 శాతం మంది హెపటైటిస్ బీ కారణంగా చనిపోగా, 17 శాతం మంది హెపటైటిస్ సీ వల్ల మృతి చెందారు. వైరల్ హెపటైటిస్ వ్యాధి నిర్ధరణ రేటు కూడా ఇండియా లో చాలా తక్కువగా ఉంది. మొత్తం హెపటైటిస్ రోగులలో 2.4 శాతం హెపటైటిస్ బీతోనూ,28 శాతం మంది హెపటైటిస్ సీతోనూ బాధపడుతున్నట్టు గా నిర్ధరించారు. హెపటైటిస్ ను గుర్తించడంఎలా?: మద్యపానం ,కొన్నిరకాల డ్రగ్స్, ఇతర వ్యాధులు హెపటైటిస్ సోకడానికి కారణమవచ్చు. హెపటైటిస్ ఇన్ఫెక్షన్ కారణంగా 'లివర్ సిరోసిస్', లివర్ కాన్సర్ వచ్చే అవకాశం ఉంది. కొన్ని సందర్భాలలో మరణం కూడా సంభవించవచ్చు. చికిత్స ఏమిటి? హెపటైటిస్ ఏ, బీ వ్యాక్సిన్లు తీసుకోవాలి, లైంగిక చర్యలలో కండోమ్ వాడాలి, మత్తుమందులు వాడకూడదు. మత్తు మందుల్లో ఒకరు వాడిన ఇంజెక్షన్ మరోకరు వాడటం వల్ల ఈ వ్యాధి సోకుతుంది, మద్యం తాగకూడదు. కలుషిత నీటికి దూరంగా ఉండాలి. శరీర శుభ్రత తో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. ఒక ఏడాది పిల్లల నుంచి 18ఏళ్ళ వరకు హెపటైటిస్ ఏ వ్యాక్సిన్ రెండు లేదా మూడు డోసులు ఇస్తారు. పెద్దవాళ్ళు వ్యాక్సిన్ మొదటి డోస్ తీసుకున్న ఆరు లేదా పన్నెండు నెలల తరువాత బూస్టర్ డోస్ తీసుకోవాల్సి ఉంటుంది. హెపటైటిస్ ఎ, ఈ సాధారణంగా తమంతట తామే నయమవుతాయి. హెపటైటిస్ బి ,సి చికిత్సకు మందులు ఉన్నాయి. కాలేయ మార్పిడి అవసరమయ్యేంత తీవ్రమైన కేసులకు కూడా చికిత్స ఉంది. ఈ వ్యాక్సిన్ 15 నుంచి 20 ఏళ్లపాటు రక్షణ కవచంలా పనిచేస్తుంది. వ్యాక్సిన్ తీసుకున్న తరువాత 15 ఏళ్ళపాటు రక్షణ ఉంటుంది. నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ హెపటైటిస్ బీ వ్యాక్సిన్ వేస్తారు. మద్య రహిత ఫ్యాటీ లివర్ వ్యాధి పెరుగుతోంది. పాతిక శాతం మంది రోగులు ఈ ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. జీవన శైలి మారడం, స్థూలకాయమే ఇందుకు కారణం"

## సిరిసిల్ల ఎమ్మెల్యే కె.టి.ఆర్. పోలీసులమీద తీవ్రమైన ఆరోపణలు చేయడం ఏమాత్రం సమంజసంకాదు-జూబ్లీహిల్స్ ఇన్ స్పెక్టర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ భార్య శ్వేతపై జూబ్లీహిల్స్ పోలీసులు అన్యాయంగా ఆమెమీద హత్యాయత్నానికి సంబంధించి తగిన సెక్షనులనునమోదు చేసినట్లు సిరిసిల్ల ఏమ్మెల్యే కె.టి.ఆర్. ఈ కేసు విషయంపై తమ పోలీసులమీద తీవ్రమైన ఆరోపణలు చేయడం ఆయనకు ఏమాత్రం శ్రేయస్కరంకాదని,తమ పోలీసులు ఆమెమీద హత్యా యత్నం వంటి సెక్షన్లు పెట్టారంటూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమూవని,ప్రజలను తప్పుదారి పట్టించేలా చిత్రీకరిస్తున్నరాని,పోలీస్ వ్యవస్తను రాజకీయ ప్రయోజనాలకోసం కించపరిచే ప్రయత్నంగా భావించబడుతుందని జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ కె. వేంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం జారీ చేసిన ప్రత్యేక ప్రకటనలో తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....జూలై,25న సిరిసిల్ల ఏమ్మెల్యే,బి.ఆర్.ఎస్.పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు,జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో నమోదు అయిన ఎఫ్.ఆర్.ఆర్ నెం.441/2025కు సంబంధించి పోలీసులపై తీవ్రమైన ఆరోపణలు చేశారని,ఆయన చేసిన వ్యాఖ్యల్లో గెల్లు శ్రీనివాస్ యాదవ్ భార్య శ్వేతపై అన్యాయంగా హత్యాయత్నాకి సంబంధిత సెక్షన్లు నమోదు చేసినట్లు పేర్కొనడమేగాక పోలీసులమీద అభ్యంతక రమైన వ్యాఖ్యలు చేశారని ఆయన ప్రకటనలో తెలిపారు. పోలీసులమీద ఈ తరహా పబ్లిక్ స్టేట్‌మెంట్ల ప్రాముఖ్యతను,అవాస్తవాలను దృష్టిలో ఉంచుకుని,ప్రజలకు సత్యవంతమైన సమాచారం అందిస్తూ, సంస్థపరమైన పారదర్శకతను కాపాడే క్రమంలో ప్రజలకు పూర్తి వివరాలను తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ నెల 28వ తేదిన మహా న్యూస్ ఎగ్జిక్యూటీవ్ ఏడిటర్ డా. కె. అజితగారు,వారి జూబ్లీహిల్స్‌లోని కార్యాలయంలో ,బి.ఆర్.ఎస్. విద్యార్థి విభాగానికి చెందిన సభ్యులు,ఒక గుంపుగా ఏర్పడి, ఉద్దేశ్యపూర్వకంగా వారి కార్యాలయంపై దాడి చేసిన విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. డా. అజిత ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, వారి కార్యాలయంమీద 25నుంచి 30 మందివరకు వ్యక్తులు రాళ్లతో దాడిచేసి, కార్యాలయం అద్దాలు పగులగొట్టి,ఆస్తిని ధ్వంసం చేశారని,వారు తమ కార్యాలయంలోనికి బలవ ంతంగా ప్రవేశించడానికి ప్రయత్నించిన తరుణంలో తమ సిబ్బందినికూడ గాయపరిచినట్లు,ఏడిటోరియల్ టీమ్‌కు ప్రాణహాని,బెదిరింపులు ఇచ్చారని,అశ్లీల,అసభ్యకర లైంగిక భాషను వాడారని,సకాలంలో పోలీసులు వారి కార్యాలయానికి చేరుకోవడంతో దాడి చేసినవారు పరారయినట్లు ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ ఘటనపై తమ పోలీసులు క్రైమ్ నెం.441/2025 కింద బి.ఎన్.ఎస్.సెక్షన్లు 331(5),331(7),109 (1),118 (1),126 (2),324 (5),324 (6)351 (3),79 ఆర్/డబ్ల్యు 3 (5) ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఈ ధర్యాప్తులో గెల్లు శ్రీనివాస్ యాదవ్ ప్రధాన నిందితుడిగా గుర్తించడం జరిగిందని, విచారణలో ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోగల ఫ్లాట్ నెం.1209లో నివసిస్తున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో తమ పోలీసుల బృందం ఆయనను అరెస్టు చేసేందుకు వెళ్ళారని,అక్కడ గెల్లు శ్రీనివాస్ యాదవ్ భార్య శ్వేత ఇంటిని లోపలనుంచి తాళం వేసుకుని తమ పోలీసుల విచారణకు సహకరించలేదని,తమ పోలీసులు పదే పదే ఆమెను అభ్యర్థించిన,ఆమె మాత్రం తన భర్త ఇంట్లో ఉన్నారంటూ ఏమాత్రం నిర్ధారించలేదు, అనుమతించలేదని ఆయన చెప్పారు. దీంతో తమ పోలీసులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఫోన్ చేయగా, ఆ ఫోన్ ఇంట్లోనే బెల్ మ్రోగినట్లు తమ పోలీసుల విచారణలో తేలిందని,ఆ తర్వాత గెల్లు శ్రీనివాస్ యాదవ్ బి.ఆర్.ఎస్. భవన్‌లో దాగి ఉన్నట్లు తగిన నిర్ధారణ అయిందని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. అనంతరం తమ పోలీసుల విచారణలో ,గెల్లు శ్రీనివాస్ తన మొబైల్ ఫోన్‌ను డ్రైవర్‌కు ఇచ్చి, ఇంటికి పంపించినట్లు,ఫోన్‌లోని డేటాను తొలగించాలని,దాచివేయాలని శ్వేతకు సూచించినట్లు విశ్వాసనీయంగా తెలిసింది. దీని ఆధారంగా ,చట్ట ప్రకారం ఆధారాల వినాశనం,పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చినందుకు సంబంధిత సెక్షన్ 238 బిఎన్. స్.కింద శ్వేతమీద కేసు నమోదు చేయబడిందని ఆయన తెలిపారు. ఆమెమీద అటెంప్ట్ టు మర్డర్ సెక్షన్లు నమోదు చేయలేదని,ఆమె సంఘటన స్థలంలో పాల్గొనలేదని,ఆమెకు ఏలాంటి హింసాత్మకమైన చర్యలతో ప్రత్యక్ష సంబంధంలేదని,ఆమెకు ఇచ్చిన నోటీసులో కేవేలం గెల్లు శ్రీనివాస్ మొబైల్ ఫోన్‌ను దాచిన అంశం,పోలీసులకు అప్పగించకుండా నిరాకరించిన అంశాలపై ప్రశ్నించేందుకు సంబంధించినదని,గెల్లు శ్రీనివాస్ యాదవ్ భార్యమీద అటెంప్ట్ టు మర్డర్ సెక్షన్లు పెట్టారని పోలీసులమీద నిరాధారమైన ఆరోపణలు చేసి,ప్రజలను తప్పుదారి పట్టించేలా రూపొందించబడిందని ఆయన తెలిపారు. పోలీస్ వ్యవస్తను రాజకీయ ప్రయోజనాలకొసం కించపరిచే ప్రయత్నంగా భావించబడుతుందని ,ప్రజలకు,మీడియాకు పత్రిక ముఖంగా తెలియజేస్తున్నట్లు, అవాస్తవ ప్రచారాలు పోలీసులు చేసే పనిపట్ల నమ్మకాన్ని దెబ్బతీయడేమగాక,బాధితులకు న్యాయం జరుగకుండా అడ్డుకట్ట వేస్తుందన్నారు. పోలీసుల పనితీరును కించపరిచే ప్రయత్నాలను తాము పూర్తిగా ఖండిస్తున్నట్లు, నాయకులు,రాజకీయ పక్షాలు ధర్యాప్తును రాజకీయ రంగానికి లాగకుండా, బాధితులకు న్యాయం జరిగేలా సహకరించాలని ఇన్‌స్పెక్టర్ కె.వేంకటేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా జారీచేసిన పత్రిక ప్రకటనలో కోరారు.

## ఎమ్మెల్యే దేవిరెడ్డికి శ్రీ గాయత్రినగర్ కాలనీ వాసుల శుభాకాంక్షలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని తిరుమల హిల్స్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్‌ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అద్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఆద్వర్యంలో శ్రీ గాయత్రినగర్ కాలనీ కార్యవర్గ సభ్యులు పాల్గొని ఎమ్మెల్యేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కాలనీ వాసులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్యనాయక్, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ చైతన్యరెడ్డి, జాయంట్ సెక్రటరీ గంగాధర్, జగదీష్‌నాయక్, రామ్‌నాయక్, స్వామినాయక్, గాయత్రినగర్ ఫేస్ - 4 అధ్యక్షులు మనోజ్‌గౌరిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే దేవిరెడ్డికి లగ్గోని శ్రీధర్‌గౌడ్ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించిన శ్రీధర్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్ న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్ పాల్గొని ఎమ్మెల్యే దేవిరెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నిర ంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే ప్రజానాయకుడు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యలో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, నియోజకవర్గంలోని కాలనీలలో ఏర్పడే సమస్యల పరిష్కారం కోసం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సుధీర్‌రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



కొంపల్లి, మేజర్ న్యూస్: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈనెల 25న రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై కొంపల్లి కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పేట్ బషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డిని కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందడి సుదర్శన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, మాజి కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇబ్రహీం, జయభేరి గోపాల్ రెడ్డి, పూర్ణచందర్రావు, ఖదీర్ పాల్గొన్నారు.



బోనాల పండుగ సందర్భంగా పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలోని పలు అమ్మవారి దేవాలయం లలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నందనవనం కాలనీ ప్రతినిధులు జువ్వగాని రాజు గౌడ్, జాలా శ్రీనివాస్ యాదవ్, సాయి యాదవ్, అరుణ్, విష్ణు, శ్రీశైలం, వెంకటేష్, పర్వతాలు, కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు. **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

# సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకం

## లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హోమియోపతి మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ( హెచ్ .ఎం .ఎ .టి మరియు గ్లోబల్ హోమియోపత్ ఫౌండేషన్ ( జి.హెచ్ .యఫ్ ) ఇండియా సంయుక్తంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని హెచ్ఎంఏటి భవన్లో ఘనంగా నిర్వహించారు. ఆదివారం హిమాయత్ నగర్ , స్ట్రీట్ నెంబర్ వన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ లోకాయుక్త జస్టిస్ ఎ. రాజశేఖర్ రెడ్డి ముఖ్య అఅతిథి గా హాజరై హోమియోపతి వైద్యులకు డా. బి. సి . రాయ్ పేర అవార్డులు ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ , సమాజంలో వైద్యుల పాత్ర చాలా కీలకం అని , వైద్యులు భగవంతునితో సమానం, వారు ప్రాణ దాతలని ప్రశంసించారు. 70 మంది వైద్యులను సత్కరించిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథి , పూర్వ జిల్లా వైద్యారోగ్య అధికారి డా శాసనకోట అవులప్ప తో పాటు, హెచ్ ఎం ఎ టి వారు ప్రతి జూలై లో నిర్వహించే డా జి రామచంద్ర రావు స్మారక ప్రసంగం స్పాన్సర్ ప్రొ.డా జి ఆర్ మోహన్ , కుటుంబ సభ్యులు , డా పద్మజ మోహన్ హాజరై డా. రామచంద్ర రావు కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా పి యన్ రావు హెపటైటిస్ వైది నిర్ధారణ , నిర్వహణల గురించి ప్రసంగించారు. అనంతరం సీనియర్ హోమ్ వైద్యుడు ప్రొ. డా. యస్. ప్రవీణ్ కుమార్ హెపటైటిస్ వ్యాధికి హోమియో చికిత్స గురించి మాట్లాడారు .హెచ్ ఎం ఎ టి అధ్యక్షులు డా కే గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేయగా , ప్రధాన కార్యదర్శి డా. జి.దుర్గా ప్రసాద్ రావు డా .బి .సి రాయ్ గురించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో హెచ్ .ఎమ్ .ఎ. టి గవర్నింగ్ సభ్యులు డా సీ .వి స్వామి , ఐ సి ఆర్ హెచ్ క్లినికల్ డైరెక్టర్ డా వేణుగోపాల్ గౌరీ , డా. రాజశ్రీ షా, డా. ఎ. మాణిక్ ప్రభు ,ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా ఆర్ గౌతమ్, డా చాముండేశ్వరి , సహాయ కార్యదర్శులు , డా అన్నపూర్ణ మంత,డా సాయి శృతి ఇతర సభ్యులు, ప్రాక్టీషనర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నార.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం జులై 28

### డా. శరత్ పుట్ట, (కన్సల్టెంట్, హెపటాలజీ విభాగాధిపతి, అపోలో హాస్పిటల్స్ జూబిలీ హిల్స్)



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కాలేయం మన శరీరంలోని కీలక అవయవాల్లో ఒకటి. విటమిన్లను నిల్వచేసి, శరీరంలో నిష్పదన ప్రక్రియలను జఠరాగ్ని వలన సజీవంగా చేసే శక్తి కేంద్రం ఇది. అంతేగాక విరాళం నుంచి మురికిని వడగట్టి శుద్ధి చేయడం వంటి అనేక క్రియలతో కూడిన అవయవం. అయితే ఈ కాలేయాన్ని ప్రభావితం చేసే వ్యాధుల్లో హెపటైటిస్ ప్రధానమైనది.దీన్ని "కాలేయం యొక్క వాపు" అని నిర్వచించవచ్చు.దీన్ని జ్ఞాపకంగా ఉంచుతూ, నోబెల్ విజేత అయిన డాక్టర్ బారూచ్ బ్లుంబర్గ్ పుట్టినరోజైన జూలై 28న ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా"ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం" జరుపుకుంటారు. ఎలా గుర్తించాలి? అలసటగా అనిపిస్తుంది. తరచూ వాంతులు, జ్వరం వస్తుంది. వారం తరువాత లక్షణాలు బయటపడతాయి. కళ్ళు, మూత్రం, చెమట పసుపు రంగులోకి మారతాయి.సాధారణంగా ప్రతి మిలియన్ జనాభాలో 1 నుండి 1.5 మిల్లియన్లకు ఉంటుంది. ప్రపంచ జనాభాలో 30% మంది హెపటైటిస్‌కు గురవుతారు. రక్త,మూత్ర, అల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా వైద్యులు వ్యాధిని గుర్తించి చికిత్స ప్రారంభిస్తారు.నివారణ అవసరం!మానవ శరీరంలో హెపటైటిస్-బి ఉన్న వ్యక్తుల రక్తం, శారీరక సంబంధాల ద్వారా ఇతరులకు ఈ వైరస్ సంక్రమించడంతోపాటు ప్రమాదకరంగా మారుతుంది. అందుకే అణిచివేయడానికి పెద్దస్థాయిలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, ఉచిత రక్తపరీక్షలు, బ్లడ్ బ్యాంకులు, న్యూమోక్లీ ఆంథిజెన్ వంటి టెస్టులు ద్వారా హెపటైటిస్‌ను సమర్థంగా నియంత్రించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా ప్రసవ సమయంలో తల్లికి హెపటైటిస్- బి ఉంటే, శిశువుకు కూడా వైరస్ సోకే అవకాశం ఉంటుంది. అందుకే శిశువుని జననానంతరం 24 గంటల లోపు వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంటుంది. హెపటైటిస్ వైరస్ వల్ల కాలేయం క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉంది. అందుకే... హెపటైటిస్ నివారణ చాలా ముఖ్యం! రక్తదానం సమయంలో రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయాలి.వైద్య సిబ్బంది శుభ్రత పాటించాలి. పిల్లలకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. హెపటైటిస్-బి వ్యాక్సినేషన్ తప్పనిసరి చేయాలి.వ్యాక్సినేషన్ మరవద్దు: హెపటైటిస్ నివారణకు టీకాలే ప్రధాన ఆయుధం. వీటిలో హెపటైటిస్ బి టీకా,రక్త నిమిషక వ్యాధుల నివారణకు తల్లిదండ్రులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలి. హెల్త్ చెకప్‌లు, వ్యాక్సినేషన్ డ్రైవ్‌లు, దాతల రక్తం పరీక్షించడం వంటి చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలి.హెపటైటిస్-బి: ఇది చాల వరకూ లక్షణాలు కనిపించని ప్రమాదకర వైరస్. ఒక రకంగా "నిశ్శబ్ద ఘాతకుడిగా" భావించవచ్చు.ప్రపంచవ్యాప్తంగా 50 నుండి 100 కోట్ల మందికి ఈ వైరస్ సంక్రమించిందని అంచనా. అయితే దీన్ని నివారించడానికి టీకా (వ్యాక్సిన్) అందుబాటులో ఉంది. ఈ వ్యాధి కాలేయాన్ని తీవ్రమైనంగా ప్రభావితం చేస్తుంది. దీర్ఘకాలంగా వ్యాధి ఉన్నవారికి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఇది పెద్ద సమస్యగా మారింది. ఎలా వ్యాపిస్తుంది?రక్త మార్పిడి,ఉమ్మడి సూదులు, షేవింగ్ బ్లేడ్లు, దంత చికిత్సలు, శారీరక సంబంధాల ద్వారా వ్యాపించవచ్చు. పుట్టిన వెంటనే బిడ్డలకు తల్లుల ద్వారా సంక్రమించే అవకాశం ఉంటుంది.హెపటైటిస్-బి నిర్ధారణ ఎలా?: (హెపటైటిస్ బి సర్ఫేస్ యాంటిజెన్) పరీక్ష ద్వారా, అవసరమైతే 6%-%12 నెలల వ్యవధిలో మరల పరీక్ష చేయాలి.రక్త పరీక్షలు, కాలేయ సంబంధిత పరీక్షలు చేయాలి.**వ్యాధిని నిర్ధారించిన తర్వాత?: టీకా తీసుకోవాలి...** ✓వైద్యుడి సూచన మేరకు వ్యాధి తీవ్రతను అంచనా వేసి చికిత్స తీసుకోవాలి.✓కాలేయ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి., హెపటైటిస్ నివారణ మార్గాలు: చిన్నపిల్లలకు తల్లిదండ్రులు బలవంతంగా వ్యాక్సిన్ వేయించాలి. అప్రూవ్డ్ బ్లడ్ బ్యాంకుల నుంచే రక్తాన్ని వినియోగించాలి. ఇంజెక్షన్లు, టాటూ, డెంటల్ ట్రీట్మెంట్స్ వంటి ప్రక్రియల్లో సురక్షిత సాధనాలు వాడాలి. హెపటైటిస్-సి: హెపటైటిస్-సి పూర్తిగా నశింపజేసే వ్యాధి కాదు కానీ దీర్ఘకాలంగా నిఘా అవసరం. ఇది ప్రధానంగా రక్త మార్పిడి ద్వారా వ్యాపిస్తుంది. పాతకాలంలో నిర్వహించిన రక్త మార్పిడి, అశుభ్ర సూదులు, మరియు టాటూ నకలు వంటి చర్యల వలన విస్తరిస్తుంది. 70-80% మందిలో ఇది దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌గా మారుతుంది, దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్‌తో కాలేయం నెమ్మదిగా దెబ్బతింటుంది. ప్రస్తుతం వ్యాక్సిన్ లేదు, కానీ చికిత్స అందుబాటులో ఉంది.హెపటైటిస్ సంబంధిత వ్యాధులపై సమగ్ర అవగాహన ప్రజల్లో ఉండటం చాలా అవసరం. ప్రాథమిక నిఘా, పరీక్షలు టీకాల ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.అవశేషాలు...దీర్ఘకాలిక హెపటైటిస్-బి ఇన్ఫెక్షన్ ఉన్న వారిలో ప్రతి 10-15 మందిలో ఒకరికి కాలేయ క్యాన్సర్, రక్తనాళాల సంబంధిత సమస్యలు వచ్చే అవకాశముంటుంది. ప్రధానంగా రక్త మార్పిడి ద్వారా సంక్రమించే వైరస్. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఇది తీవ్రమవుతుంది. హెపటైటిస్-బి వల్ల వచ్చే లక్షణాలు: అలసట, జ్వరాలు, కడుపు నొప్పి, ఆకలి తగ్గడం,మూత్రం ముదురు రంగులో ఉండడం, కళ్లలో పసుపు తేవడం, నొప్పులు మొదలైనవి. అయితే చాలా సందర్భాల్లో ఇది లక్షణాలు చూపించకపోవచ్చు. దాదాపు 50% మంది తమకు ఈ వైరస్ ఉన్న విషయం తెలియదు. అందుకే హెపటైటిస్ వైద్య పరీక్షలు చేయించుకోవడం ముఖ్యం. ప్రతి ఒక్కరూ హెపటైటిస్ బి వ్యాక్సిన్ తీసుకోవాలి. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్‌ను బాల్యం లోపు మూడు డోసులుగా అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా హెపటైటిస్ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిస్తుంది. వైరస్ ఉదయించే ముందు వ్యాధి లక్షణాలు ఉంటాయి. డోసులు: 1, 4, 6 నెలల వ్యత్యాసంలో ఉంటాయి. ఒకసారి వ్యాక్సిన్ తీసుకుంటే, దాదాపు 50-60% మందిలో వైరస్ బలహీనమవుతుంది. అయితే, ఇతర 2,3 డోసుల వల్ల 75-80% మందికి పూర్తిగా రోగనిరోధక శక్తి కలుగుతుంది. వ్యాక్సిన్ వలన తీవ్రమైన సైడ్‌ఇఫెక్ట్స్ లేవు. ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న టీకాలు: 'ఇంజెక్బిల్ వాక్సిన్', కొన్ని 'రికాంబినెంట్ మాడ్యూల్స్'. ఇవి సురక్షితమైనవే. డాక్టర్ల సూచనల మేరకు తీసుకోవాలి. టీకా తీసుకోవడం ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులను నివారించవచ్చు.హెపటైటిస్ బి, సి, ఈ రెండింటీకి ప్రత్యేక వ్యత్యాసం ఉంది.హెపటైటిస్ బి: శుక్రాణుపోటు, రక్త మార్పిడి, క్షతగాత్ర సంబంధిత వ్యాధుల ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ శరీరంలో ప్రవేశించి కాలేయాన్ని ప్రభావితం చేస్తుంది. హెపటైటిస్ సి: ఇది ప్రధానంగా రక్త మార్పిడి ద్వారా వ్యాపిస్తుంది. చాలా సందర్భాల్లో దీని లక్షణాలు కనిపించవు. దీర్ఘకాలంలో ఇది కాలేయ క్యాన్సర్‌కు దారితీస్తుంది. ఇది 20-30 సంవత్సరాల తర్వాత కాలేయాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. హెపటైటిస్ సి కి వ్యాక్సిన్ లేదు కానీ చికిత్స మాత్రం ఉంది. ప్రతి ఒక్కరూ హెల్త్ చెకప్ చేయించుకోవాలి. కాలేయ ఆరోగ్యాన్ని నిర్ధారించుకోవాలి. వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. వ్యాధి నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి.

## డాక్టర్ జి రాంచందర్ రావు స్మారక ఉపన్యాసం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ వైద్యుడు, ఫీవర్ హాస్పిటల్ మాజీ సూపరింటెండెంట్, , డాక్టర్ జి. రాంచందర్ రావు స్మారక ప్రసంగం ఆదివారం గ్లోబల్ హోమియోపతి ఫౌండేషన్,ఇండియాతో కలిసి హిమాయత్‌నగర్ ,హెచ్.ఏం.ఎ.టీ లోని జూపల్లి బాలమ్మ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు డా.కె..గోపాలకృష్ణ అధ్యక్షత వహించి స్వాగతం పలకగా, ప్రధాన కార్యదర్శి డా.జి.దుర్గాప్రసాద్‌రావు హెచ్.ఎం.ఏ.టీ వైద్య సేవలు , ఇతర కార్యకలాపాలను వివరించారు.ఈ సందర్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, ఏఐజీ హాస్పిటల్ చీఫ్ హెపటాలజిస్ట్ డాక్టర్ పి.నాగరాజరావు (డాక్టర్ పి.ఎన్. రావు) హెపటైటిస్ డయాగ్నోసిస్ %డ% మేనేజ్‌మెంట్‌పై మాట్లాడారు. అనంతరం సీనియర్ హోమియోపతి ప్రొఫెసర్ డా. %వా%. ప్రవీణ్ కుమార్ హోమియోపతితో విజయవంతంగా చికిత్స చేసిన హెపటైటిస్ కేసును సమర్పించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్.ఏమ్.ఎ.టీ మరియు డా.ఎస్.ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని జీ .హెచ్.ఎఫ్ ,ఇండియా సహకారంతో 65గురు హోమియో వైద్యులను ముఖ్య అతిథి , తెలంగాణ లోకాయుక్త జస్టిస్ ఎ. రాజశేఖర్ రెడ్డి మరియు గౌరవ అతిథి డా. శాసనకోట అవులప్ప చేతుల మీదుగా డా.బి.సి.రాయ్ అవార్డులతో సత్కరించారు. డాక్టర్ వేణుగోపాల్ గౌరి, క్లినికల్ డైరెక్టర్, ఐ సి ఆర్ హెచ్ (హెచ్ఎమ్ఎటి) ప్రొసీడింగ్‌లతో మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ, హెచ్ఎమ్ఏటి డా.ఆర్.గౌతమ్ రాళ్లబండి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమం ముగిసింది. డాక్టర్ జి.రాంచందర్ రావు స్మారక ప్రసంగానికి స్పాన్సర్ అయిన డా.జి.ఆర్. మోహన్ కుటుంబ సభ్యులు డాక్టర్ పద్మజా మోహన్, హెచ్.ఎమ్.ఎ.టి పాలక మండలి సభ్యులు, హోమియో ప్రాక్టీషనర్లు, మెడికోలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అట్టహాసంగా ఆర్.ఆర్. జ్యువెలర్స్ స్టోర్ ప్రారంభం

### - పాత నగలను రీ డిజైన్ చేసే ఏకైక జ్యువెలర్స్ స్టోర్...



అమీర్ పేట,మేజర్ న్యూస్: మన్నికైన నాణ్యత గల ఆభరణాల సంస్థ ఆర్.ఆర్. జ్యువెలర్స్ నగరం,లో తమ నూతన లగ్జరీ జ్యువెలరీ గోల్డ్, డైమండ్ మరియు సిల్వర్ స్టోర్ ప్రారంభించారు.ఈ స్టోర్ ను ప్రముఖ యాంకర్ సుమ కనకాల,ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతులు అందంగా కనిపించేందుకు ఈ జ్యూవెలరీ ఎంత ఉపయోగకరంగా ఉంటుంది.ఈ షోరూం లో మంచి జ్యూవెలరీ కలెక్షన్లు ఉన్నాయన్నారు.ఇప్పుడు మీ అమ్మనాటి పాత ఆభరణాలను కొత్త డిజైన్స్ తో తయారు చేస్తారు.అలాగే పాత ఆభరణాలను మీ బట్టలు, సారీ, బ్లౌజ్ పై కూడా డిజైన్ ను చేస్తారు.నేను కూడా మా అమ్మమ్మ నగలను మార్చుకున్నాను.ఆర్.ఆర్. జ్యువెలర్స్ స్టోర్ ప్రారంభం సందర్భంగా జులై 27 నుండి ఆగస్టు 10 వరకు అద్భుతమైన ఆఫర్లను మీకు కోసం తీసుకువచ్చిందన్నారు.కొండాపూర్ లో ప్రారంభమైన ఈ స్టోర్ గొప్ప ప్రారంభ ఆఫర్లతో సహా దాని విస్తృత సేకరణలతో మిమ్మల్ని ఆనందింపచేస్తుందన్నారు.50,000 విలువైన గోల్డ్ ఆభరణాలను కొనుగోలు పై 100 ఎం.జి గోల్డ్ కాయిన్, ప్రతి 50,000 వేల వెండి ఆభరణాలు కోనుగోలు పై రూ 100 ఎం.జి గోల్డ్ కాయిన్ ఉచితంగా పొందండని అన్నారు.అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్నేలు పొందిన ఏకైక జ్యువెలరీ స్టోర్.మా వద్ద అన్ని ఆభరణాలు హాల్మార్క్ కల్గినవి మీ పాత ఆభరణాలను మీ కొత్త డిజైన్ తో మీ అందించడం మా ప్రత్యేకత,మా దగ్గర అని రకాల వెండి ఆభరణాలను దొరుకుతాయన్నారు.



షేక్ పేట డివిజన్ సీతానగర్ కాలనీ ఎల్లమ్మ దేవాలయం వద్ద రాకేష్ బాబు, రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు మాగంటి వజ్రనాథ్.

**జూబ్లీహిల్స్. మేజర్ న్యూస్**

# వనస్థలిలో వైభవంగా శ్రీ ఎల్లమ్మ దేవి బోనాల ఉత్సవాలు

## ఉత్సవాలకు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## మంత్రిని సత్కరించిన ఆలయ కమిటీ చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్‌రె డ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ ఎల్లమ్మ దేవి బోనాల ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా జరిగిన ఈ ఉత్సవాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్లకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారికి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఆలయ కమిటీ చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి స్వగృహం నుంచి పలహారపు బండి ఊరేగింపు యువకుల నృత్యాలు, శివసత్తుల పూన కాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించిన మంత్రి కిషన్‌రెడ్డి ఆలయ గోశాలలో ఉన్న గోవులకు ఆహారం అందజేశారు.



ఆలయ నిర్వహణతో పాటు గోశాల నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డిని మంత్రి అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, పలువురు కార్పోరేటర్‌లు, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బజాజ్ ఎలక్ట్రానిక్స్ వివో ఎక్స్ ఫోల్డ్ 5 వివో ఎక్స 200 ఎఫ్ ఈ లను ఘనంగా ఆవిష్కరించింది - రాశి సింగ్

### శక్తివంతమైన లాంచ్ ప్రయోజనాల కోసం ఇప్పుడే ప్రీ-బుక్ చేయండి





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ అయిన బజాజ్ ఎలక్ట్రానిక్స్, వివో ఎక్స్ ఫోల్డ్ 5 %ఽ% వివో ఎక్స 200 ఎఫ్ ఈ యొక్క గ్రాండ్ ఆవిష్కరణను నిర్వహించింది, రెండూ చక్కదనం, వేగం మరియు శాశ్వత పనితీరుతో అత్యుత్తమ తరగతి సాంకేతికతను అందించడానికి రూపొందించబడ్డాయి. వివో ఎక్స్ ఫోల్డ్5: ప్రతి ఫోల్డ్‌లో శక్తి ఖచ్చితత్వాన్ని కలుస్తుంది. 80 వాట్స్ వద్ద భారతదేశంలో అత్యంత వేగవంతమైన ఛార్జింగ్ ఫోల్డ్స్ డ్యూయల్-సెల్ వైర్డ్ ఫ్లాష్ ఛార్జలితో వస్తున్న ఎక్స్ ఫోల్డ్ 5 మెరుపు-వేగవంతమైన 80 వాట్స్ ఛార్జ్‌ను అందిస్తుంది, ఇది వినియోగదారులను విరామం లేకుండా కదలికలో ఉంచడానికి వీలు కల్పిస్తుంది. భారతదేశంలో అతిపెద్ద ఫోల్డ్ డిస్‌ప్లే - 8.03" మెయిన్ ం 6.53" కవర్న్ భారతదేశంలో అతిపెద్ద ఫోల్డబుల్ స్క్రీన్‌తో లీనమయ్యే వీక్షణను అన్‌లాక్ చేయడం, 8.03" ఏమో లెడ్ డిస్‌ప్లే స్పష్టత మరియు ద్రవత్వంతో ఆశ్చర్యపరుస్తుంది, అయితే 6.53" కవర్ స్క్రీన్ సులభమైన వన్-హ్యాండ్ వినియోగాన్ని నిర్ధారిస్తుంది. వివో ఎక్స్ 200 ఎఫ్ ఇ : 5000 నిట్‌ల వద్ద రోజువారీ ఫ్లాగ్‌షిప్ భారతదేశపు అత్యంత ప్రకాశవంతమైన డిస్‌ప్లేను పునర్నిర్వచించడన్ని సాటిలేని స్పష్టత మరియు వైబ్రెన్స్‌ను అందిస్తూ, ఎక్స్200 ఎఫ్ ఈ యొక్క 6.38" ఏమో ఎల్ఈడి ప్యానెల్ 5000 నిట్‌ల స్థానిక గరిష్ట ప్రకాశంతో ప్రకాశిస్తుంది - దాని తరగతిలో ప్రకాశవంతమైనది. స్క్రీన్ సైజు కేటగిరీలో భారతదేశంలో అతిపెద్ద బ్యాటరీ - 6500 ఎం ఏ హెచ్ న్ని భారీ 6500 ఎం ఏ హెచ్ బ్యాటరీతో ఎక్కువ రోజులు శక్తినిచ్చే ఎక్స్ 200 ఎఫ్ ఇ పని మరియు ఆట ద్వారా విశ్వసనీయతను నిర్ధారిస్తుంది.

# అమ్జద్ హబీబ్ హెయిర్ అండ్ బ్యూటీ నయా బ్రాంచ్ ప్రారంభం

అమీర్ పేట,మేజర్ న్యూస్: నగరంలో ప్రారంభమైన తమ మరో నూతన బ్రాంచ్ అమ్జద్ హబీబ్ హెయిర్ అండ్ బ్యూటీ ప్రీమియం ను అల్కాపురిలో సలోన్ దక్ష నాగర్కర్ ప్రారంభించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లప్పుడూ సంతోషంగా నవ్వుతూ ఉండటమే నా గ్లామర్ రహస్యం అని తెలిపింది. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ సెలూన్ ఇండస్ట్రీలోనే అతి తక్కువ కాలంలో కస్టమర్స్ కు దగ్గర అయిన ఏకైక సెలూన్ అమ్జద్ హబీబ్ హెయిర్ అండ్ బ్యూటీ అని అన్నారు. 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రతో మా సెలూన్స్



విజయవాడ,మియాపూర్, కూకట్ పల్లి మరియు నల్లగండ్ల,కోకాపేట్ పలు ప్రాంతాలతో పాటు అల్కాపూర్ లో ప్రారంభమైందని అ న్నారు. అమ్జద్ హబీబ్ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ 16 సంవత్సరాల పాటు డా. ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్ గా మరియు చాలా మంది బాలీవుడ్ సెలబ్రిటీల స్టైలిస్ట్ అయిన అమ్జద్ హబీబ్ సెలూన్ బ్రాండ్ ను మన తెలుగు రాష్ట్రాల్లో తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యాలయానికి విద్యుత్ సరఫరాను నిలిపివేసిన హౌసింగ్ బోర్డు అధికారులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః "పేరు గొప్ప-ఊరు దిబ్బ" అనే సామెత అక్షరాల ౧ఈ ఉద్యోగుల కార్యాలయాన్ని చూస్తే గుర్తుకువస్తోంది. అందుకు నిదర్శనమే నాంపల్లి గృహకల్పలోని హౌసింగ్ బోర్డుకు చెందిన భవనంలోనున్న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రధాన కార్యాలయం నిర్వాహకులు అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో బోర్డు అధికారులు ఏకంగా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. కేవలం అద్దె బకాయితోపాటు నీటి ఛార్జీలు,కరెంట్ బకాయిలు కలిపి మొత్తం రెండు లక్షల ఆరు వేల రూపాయలు హౌసింగ్ బోర్డుకు బకాయి ఉన్నట్లు సంబంధిత అధికారులద్వారా విశ్వాసనీయంగా తెలిసింది. తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగులు సంఘానికి చదరపు అడుగుకు ఒక రూపాయి చొప్పున మూడు వేల చదరపు అడుగులను హౌసింగ్ బోర్డు అధికారులు కేటాయించారు. ఉద్యోగ సంఘం నేతలు అద్దె బకాయిలను హౌసింగ్ బోర్డుకు సక్రమంగా అద్దెను చెల్లిస్తూ వచ్చారు. ప్రస్తుతం ఈ సంఘంవారు హౌసింగ్ బోర్డుకు 2024,జనవరి నెలనుంచి హౌసింగ్ బోర్డుకు అద్దె బకాయి చెల్లించడంలేదు. ఇదిలా ఉండగా ....గత కొన్ని నెలలుగా ఉద్యోగ సంఘం ప్రధాన నేతల్లో మనస్పర్థలు చోటుచేసుకోవడంతో హౌసింగ్ బోర్డుకు చెల్లించవల్సిన బకాయిలు పెండింగ్‌లో పడినట్లు ఆ సంఘంలోని సభ్యులే ఒకరినొకరు విమర్శించుకోవడం గమనార్హం. అంతేగాక ఇటీవలే ఉద్యోగ సంఘాలకు హౌసింగ్ బోర్డు కేటాయించినభవనాల అద్దె ధరలనుకూడ కొంతమేరకు పెంచారు. ఈ నేపథ్యంలో హౌసింగ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ మొండి బకాయిలుఉన్న ఆస్తులపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,ఏళ్ళకు,ఏళ్ళపాటు బోర్డుకు అద్దెలు చెల్లించని పలు భవనాలను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రధాన కార్యాలయానికి అద్దె బకాయి చెల్లించపోవడంతో ఏకంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో, ఆ సంఘం ఉద్యోగుల్లో ఈ నిర్ణయం తీవ్ర కలకలం రేపుతుంది. పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలను ఏవరు చెల్లించేందుకు ముందుకు వస్తారో హౌసింగ్ బోర్డు అధికారులు ఏదురుచూస్తున్నారు.

## అక్రమంగా సరోగసి-బేబీ అమ్మకాల రాకేట్‌ను పట్టుకున్న గోపాలపురం పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా సరోగసి-బేబీ అమ్మకాల రాకేట్‌ను వైద్య ఆరోగ్య శాఖ అధికారులతోకల్సి అక్రమ రాకేట్‌ను బట్టబయలుచేసి,పది మంది నిందితులమీద కేసులు నమోదు చేసినట్లు నార్త్‌జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మీ పెరుమల్ ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ దాడి కేసులో గోపాలపురం డివిజన్ ఏ.సి.పి.,డి.ఐ. కౌశిక్, సర్దార్ నాయక్, వెంకటేష్,ఎస్.ఐ.లు రామకృష్ణ, మాధవి, జ్ఞానదీప్‌తోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్ జ్యువలరీ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్ జ్యువలరీ షావును ఆదివారం పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ ఆర్ జ్యువలరీ షాప్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా, జే. బలరాం యాదవ్, తిరుపతి యాదవ్, సుద్దపల్లి విజయ్ కృష్ణ, రాజమోహన్ రావు, విజయ్ కుమార్ రెడ్డి, తోట నారాయణ పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో

# తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ అధ్యక్షులు కలిదిండి విశ్వనాథరాజు

### భారీ తొట్టెలు ఊరేగింపు తరవచ్చిన భక్తజనం





నిజాంపేట, మేజర్ న్యూస్: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి గ్రామంలో వెలసిన సప్తక మాతృ అమ్మ వార్ల ఆలయాల్లో ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తైదువలు అమ్మవార్లకు బోనాల సమర్పించి మొక్కులు తీసుకున్నారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన తెలంగాణ ధూంధాం సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని అంటాయి. తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ అధ్యక్షులు కలిదిండి విశ్వనాథరాజు బోనాల ఉత్సవాల్లో పాల్గొనగా ఆయనకు కాసాని వీరేష్ ముదిరాజ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ శాఖ ప్రధాన కార్యదర్శి చంద్రహాస్ ఇప్పలపల్లి పాల్గొన్నారు.

## విశాఖపట్నం నుంచి అక్రమంగా తరలిస్తున్న నలుగురు గంజాయి నిందితుల అరెస్టు....4.5 కిలోల గంజాయి స్వాధీనం




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః విశాఖపట్నంనుంచి అక్రమంగా నగరంలోకి గంజాయిని తరలిస్తున్న నలుగురు నిందితులను ముషీరాబాద్ పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి 4.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ డి.సి.పి. కె. శిల్పావల్లీ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కాప్రాలోని పద్మశాలి టౌన్కు చెందిన సి.పి.శేఖర్ సుమన్ (30),ముసీరాబాద్ బాపూజీనగర్కు చెందిన కాలేరు విహాన్ (22),ఓల్డ్ అల్వాల్కు చెందిన ఉద్దాడి సాయి విలాష్ (34),రాంనగర్లోని ఎస్.ఆర్.టి. పార్క్కు చెందిన సిహెచ్ . సంతోష్ (22),ఏ.పి.లోని అరకు లోయకు చెందిన శ్రీనివాస్లుకల్సి విశాఖపట్నంనుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలుచేసి, అధిక ధరకు నగరంలో వారికి తెలిసిన వారికి అమ్ముతున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో,ఈనెల 26వ తేదిన ముషీరాబాద్లోని గ్రేవ్ యార్డువద్ద కొందరు గుమిగూడి గంజాయిని పంపిణీ చేస్తుండగా, పెట్రోలింగ్లోనున్న ముషీరాబాద్ పోలీసులు దాడులు నిర్వహించి,ఐదుగురిని అరెస్టుచేసి,వారివద్దనుంచి 4.5కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు,మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని,వారికోసం తీవ్రంగా గాలిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈదాడి కేసును చిక్కడపల్లి డివిజన్ ఏ.సి.పి. ఎల్.రమేష్ పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్ జి. రాంబాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఎల్. రాజేష్, నరేష్, ధనుంజయ్,ఉదయ్ ,కార్తీక్,సురేందర్,శ్రీనివాస్లు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీల ఎన్నిక



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 27): మండలంలోని ఆకుల మైలారం, మీర్ ఖాన్ పేట్, బేగరికంచ,బేగంపేట్,తిమ్మాపూర్ గ్రామాల ముదిరాజ్ సంఘం కమిటీలను ఆదివారం మండల ముదిరాజ్ మహా సభ అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ ఆధ్వర్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆకుల మైలారం గ్రామ అధ్యక్షులుగా భాషమోని. మల్లేష్ ముదిరాజ్,అనేమోని నరహరి ముదిరాజ్, యూత్ అధ్యక్షులు కోర్మీ శ్రీకాంత్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీలు గా అనేమోని శ్రీనివాస్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు. బేగంపేట్ గ్రామ అధ్యక్షులు గా పల్లె శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు ఆకుల రమేష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీలు గా పూలగాజుల నర్సింహా ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ పూలగాజుల సుధాకర్ ముదిరాజ్, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గా సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ గా అరిగే వీరాస్వామి ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ గా అంబటి వెంకటేష్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులుగా జక్కుల సాయి ముదిరాజ్, తిమ్మాచెరువు సంఘం అధ్యక్షులు గా అరిగే రాఘవేందర్ ముదిరాజ్,మిర్కాన్ పేట్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కాకి రవీందర్ ముదిరాజ్, బ్యాగరి కంచ గ్రామ శాఖ అధ్యక్షులు గా డీల్లి సురేందర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు గా డీల్లి మహేందర్ ముదిరాజ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... పండుగ సాయన్న, జై జ్యోతిరావు పూలే మహనీయుల ఆదర్శంగా తీసుకొని మన హక్కులను మనం సాధించుకుందామని,బీసీ డీ గ్రూప్ నుండి ఏ గ్రూపు వల్ల విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు అన్యాయం జరుగుతుందని ముదిరాజ్ అందరూ ఐక్యమత్యంగా పోరాడి మన హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీలు కొర్వి సురేందర్ ముదిరాజ్, డీల్లి శ్రీధర్ ముదిరాజ్, యూత్ అధ్యక్షులు కాకి మధుసూదన్ ముదిరాజ్, మండల్ మత్స్య కార సంఘము అధ్యక్షులు పూలగాజుల లింగం ముదిరాజ్, మండల్ ఉపాధ్యక్షులు నల్లి సుదర్శన్ ముదిరాజ్, అనేమోని హరి కృష్ణ ముదిరాజ్ మండల్ కోశాధికారి సన్నీళ్ల వెంకటేష్ ముదిరాజ్, సోషల్ మీడియా అధ్యక్షులు సన్నీళ్ల సత్యనారాయణ ముదిరాజ్, ముదిరాజ్ సంఘము సీనియర్ నాయకులు పల్లె కేశవులు ముదిరాజ్, అనేమోని రాణా ప్రతాప్ ముదిరాజ్ పల్లె గోపాల్ ముదిరాజు కోర్మీ శంకర్ ముదిరాజ్, డీల్లి సురేష్ ముదిరాజ్ అనేమోని పవన్ ముదిరాజ్, సన్నీళ్ల శ్రీరాములు ముదిరాజ్, అంబటి అంజయ్య ముదిరాజ్,అరిగే శివ ముదిరాజ్, జక్కుల శ్రీనివాస్, రుక్కయ్య ముదిరాజ్,పూలగాజుల పాండు ముదిరాజ్,బుగ్గయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు చిరు వ్యాపారాలపై మక్కువ పెంచుకోవాలి

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 27) నిరుద్యోగులు చిరు వ్యాపారాలపై మక్కువ పెంచుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఆదివారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామంలో ఆయన పూజలలో పాల్గొని మెస్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరుద్యోగులు తమకు నచ్చిన వృత్తి ని ఎంచుకొని తక్కువ పెట్టుబడితో స్థాపించి అందులో రాణించి ఇతరులకు ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని చెప్పారు. వ్యాపారాలలో నాణ్యత పాటించి ప్రజల మన్ననలను పొంది స్థిరపడాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గుత్తి బాలస్వామి, కొమ్ము ప్రసాద్, శివకుమార్, సతీష్, సుమన్ నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## పహాడీ షరీఫ్లో ఘనంగా బోనాల ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 27):జల్ పల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ గ్రామంలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రావణ మాస బోనాల సందర్భంగా పహాడీ షరీఫ్ లో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో మాజీ కౌన్సిలర్ పందెం కొండల్ యాదవ్ కుటుంబ సభ్యులు అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కొండల్ యాదవ్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం పహాడి షరీఫ్ గ్రామంలో సాంస్కృతిక సాంప్రదాయాలకు ప్రతీకగా శ్రావణమాసం బోనాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రావణ మాసంలో నిర్వహించే బోనాలకు గ్రామంలోని ఆడపడుచులు ఉదయం నుంచి అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక మొక్కులు తీసుకుంటారని తెలిపారు. శ్రావణ మాసంలో పహాడీ షరీఫ్ గ్రామంలో నిర్వహించే బోనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య కుమార్ గౌడ్, కుమార్, శంకర్ యాదవ్, ప్రశాంత్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి బోనాలు...జగతికి భాగ్యాలు

### జల్ పల్లి గ్రామంలో జరిగిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 27):శ్రావణమాసంలో నిర్వహించే బోనాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అమ్మవారికి సమర్పించే బోనాలతో జగతికి భాగ్యాలు సమకూర్తాయని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో దేప భాస్కర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సృష్టికి మూలమైన శక్తి రూపంగా అమ్మవారు ఎన్నో రూపాలతో భక్తులకు దర్శనమిస్తుందని అన్నారు. ఆషాడ మాసం, శ్రావణ మాసంలో నిర్వహించే బోనాలకు తెలంగాణలో ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. దుష్టసంహరణార్థం అమ్మవారు పలురూపాలలో అవతరణలు దాల్చి గ్రామ ప్రజలని, పాడి పంటలను కాపాడుతూ గ్రామ దేవతగా సాక్షాత్కరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మాజీ కౌన్సిలర్ బుడమల యాదగిరి, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, మస్న రవికుమార్, చింతకింది నవీన్ గౌడ్, యంజాల వినోద్, పందుల వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, కళ్యాణ్ యాదవ్, వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.